ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 22, మే 2026 16 పేజీలు



16వ పేజీలో...

# భానుడి ఉగ్రరూపం

అప్రకటిత ఎమర్జెన్సీ విధించుకున్న ప్రజలు

వడగాలులతో వాడుతున్న ప్రజల ప్రాణాలు

నిప్పుల కొలిమిలా మారిన గ్రామీణ వాతావరణం

రోజు రోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

ఇళ్లలోంచి బయటకు రాని ప్రజలు

దంచుతున్న ఎండలకు శుభకార్యాలు సైతం వాయిదా

అశ్వాపురం, ప్రభాతవార్త



2వ పేజీలో...

# రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల.. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం

జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రారంభం

అటవీ రెవెన్యూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి చర్యలు

సత్తుపల్లిలో రెవెన్యూ, గృహ నిర్మాణం, అటవీ భూముల సమస్యల సమావేశంలో మంత్రి పొంగులేటి



**సత్తుపల్లి మే21 ప్రభాతవార్త**

ఇందిరమ్మ పాలనలో పేదవాడు సొంతింటి కల సాకారం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల, 50, వేల ఇందిరమ్మ ఇల్లు పేదలకు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం



# అమాత్యా... ఆలకించండి



2వ పేజీలో...

మీరు శంకుస్థాపన చేసిన పనులకే గతి లేదు....

9 నెలలు అవుతున్నా ప్రారంభం కాని డ్రైన్ నిర్మాణ పనులు...

పాగ గొట్టాలతో, మురుగునీరుతో ఇబ్బంది పడుతున్న గాంధీ చౌక్ ప్రజలు

స్థానికుల గోడును పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు

అధికారులు నిర్లక్ష్యాన్ని వీడకపోతే రోడ్డెక్కి ఆందోళన చేస్తాం..

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

ఖమ్మంలో ఒకనాడు ఆ ప్రాంతం అన్ని వ్యాపారాలకు కేంద్రంగా నిలిచింది. ఖమ్మం పట్టణం అభివృద్ధి చెందని రోజుల్లో గాంధీ చౌక్ అంటే తెలంగాణ ప్రాంతంలో తెలియని వారు లేరు. ముఖ్యంగా కిరాణం, వెండి, బంగారం, వ్యవసాయ పరికరాలు తోపాటు మార్కెట్,



# భద్రాచలంలో.. బీఆర్ఎస్‌కు.. కొత్త ఊపు

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం రాజకీయాల్లో బీఆర్ఎస్ అధిష్టానం తీసుకున్న తాజా నిర్ణయం ఇప్పుడు జిల్లా రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. క్లిష్ట పరిస్థితుల్లో కేడర్‌ను కాపాడుతూ పార్టీకి మళ్లీ ఊపిరి పోసిన సీనియర్ నేత రావులపల్లి రాంప్రసాద్‌ను భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించడం వెనుక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టమైన రాజకీయ వ్యూహం అమలు చేశారనే చర్చ సాగుతోంది.

ఎమ్మెల్యే పార్టీ మారిన తర్వాత పూర్తిగా డీలా పడిన పార్టీ శ్రేణుల్లో మళ్లీ జోష్ నింపే ప్రయత్నంగా ఈ నిర్ణయాన్ని రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో బలమైన పట్టు, ఉద్యమ రాజకీయాలపై అనుభవం, ప్రత్యర్థులకూ గౌరవం కలిగిన వ్యక్తిత్వం రాంప్రసాద్‌కు ఉండటం బీఆర్ఎస్‌కు కలిసొచ్చే అంశంగా కనిపిస్తోంది.





9 లో..

రావులపల్లి ఎంట్రీతో సమీకరణాల మార్పు!

కేసీఆర్ వ్యూహాత్మక నిర్ణయమా..?

ఏజెన్సీ రాజకీయాల్లో కొత్త అధ్యాయమా..?

# రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

మొదటి పేజీ తరువాయి..

కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురు వారం సత్తుపల్లిలోని ఎంఆర్ గార్డెన్స్‌లో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలా లకు సంబంధించి రెవెన్యూ, గృహ నిర్మాణం, అటవీ భూముల సమస్యల అంశాలపై నిర్వహించిన ప్రజా దర్బార్ రెవెన్యూ సదస్సు కార్యక్రమం లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అండగా నిలిచే ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు ఎన్నుకున్నారని అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గురుకులాల్లో డైట్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీల పెంపు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి చెప్పారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా, సంక్షేమాన్ని ఆపకుండా రైతును రాజుగా చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే 72 వేల ఉద్యోగాలు కల్పించామని, త్వరలోకొత్తఉద్యోగనోటిఫికేషన్లు విడుదల చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా22 వేల 500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ఇప్పటివరకు 1.25 లక్షల ఇండ్లు పూర్తయ్యాయని, జూన్ నాటికి మరో లక్ష ఇండ్లు పూర్తవుతాయని తెలిపారు. జూన్ 2న ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత ప్రారంభమ వుతుందని వెల్లడించారు. ఇల్లు నిర్మించుకుంటున్న పేదల ఖాతాల్లో నేరుగా ఐదు లక్షల రూపాయల సహాయం జమ చేస్తున్నామని, ప్రతి సోమవారం నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. పాలేరు ప్రజాదర్బార్‌లో వచ్చిన 22 వేల దరఖాస్తుల్లో 9,500 దరఖాస్తులు గృహాలకుసంబంధించినవేనని చెప్పారు. అటవీరెవెన్యూ సరిహద్దు వివాదాలు,



రెవెన్యూ శాఖలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకచర్యలుతీసుకుంటామని చెప్పారు. ధరణి కారణంగా ఏర్పడిన భూములకు సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. బేతుపల్లి, నారాయణపురం పరిసర గ్రామాల్లోని భూములను అధికారులు సర్వే చేసి, పొజిషన్‌లో ఉన్న అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని ఆదేశించారు. రుద్రాక్షపల్లి, బుగ్గపాడు, వెంకటగిరి, తదితర గ్రామాల్లో ఉన్న అటవీరెవెన్యూ సరిహద్దు వివాదాలను వర్షాకాలం లోపు జాయింట్ సర్వే ద్వారా పరిష్కరించాలని సూచించారు. ఇసుక, మట్టి వంటి చిన్న చిన్న కారణాలతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఇబ్బంది లకు గురిచేయవద్దనిఅధికారులను ఆదేశించారు. ముల్కపల్లిలో కొత్త ఇసుక రీచ్ మంజూరు చేశామని, అక్కడి నుంచి నాణ్యమైన ఇసుక సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని, న్యాయబద్ధమైన ప్రతి సమస్య పరిష్కారం తన బాధ్యత అని మంత్రి హామీ ఇచ్చారు. సత్తుపల్లి పరిధిలోని రెవెన్యూ, గృహ నిర్మాణం, అటవీ భూముల సమస్యలపై సదస్సు నిర్వహిస్తున్నామనీ జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర తెలిపారు. పాలేరు నియోజకవర్గ ప్రజా దర్బార్ కార్యక్రమంలో 22 వేల దరఖాస్తులు అందాయని, వాటిలో 14 వేల దరఖాస్తుల విచారణ పూర్తయిందన్నారు. ప్రతి దరఖాస్తును అర్హత ఆధారంగా పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలు రీ సర్వే ద్వారా పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. తిరుమలాయపాలెం మండలంలో రీ సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామాలకు కనీస స్థాయిలో కూడా ఇండ్లు మంజూరు కాలేదని గతంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు కూడా రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతులకు ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే కల్పించామని తెలిపారు. మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, వాటిలో 1,500 ఇండ్ల గృహప్రవేశాలునిర్వహించామని, రాష్ట్రం లోనే ఇందిరమ్మ పథకం అమలులో సత్తుపల్లి నియోజకవర్గం ముందంజలో ఉందన్నారు. జూన్ 2 నుంచి ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత ప్రారంభమవుతుందని చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న 18 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండ్ల స్థలాలుగా మార్చి భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం అనుమతించా లని మంత్రిని కోరారు. అటవీ శాఖ అధికారులు చిన్న, చిన్న అంశాలకు ప్రజలను ఇబ్బందులకుగురిచేస్తున్నారని, ఈ విధానం మారాలని అన్నారు. చంద్రాయపాలెం, బుగ్గపాడు, రామచంద్రపురం, ఏరుగట్ల గ్రామాలలో అటవీరెవెన్యూ శాఖలు సంయుక్త సర్వే నిర్వహించి రైతులకు పట్టాలు అందించాలని, నారాయణపురం గ్రామంలోని ఆర్ఎస్ఆర్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వాల వల్ల ఏర్పడిన భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం భూ భారతి పోర్టల్‌ను ప్రవేశపెట్టిందన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి లైసెన్సులు మంజూరు చేసినట్లు చెప్పారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల్లో ఉన్న రెవెన్యూ, అటవీ భూ వివాదాల పరిష్కారానికి అధికారులు సమన్వ యంతో పనిచేయాలని చైర్మన్ విజయబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసిపి వసుంధర యాదవ్ ఐపీఎస్, జిల్లా మహిళా అభివృద్ధి అధికారిని వేల్పుల విజేత, సత్తుపల్లి ఎఫ్.డి.ఓ. రేంజర్, మంజుల, స్నేహలత, సత్తుపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్ పాష ,ఏఎంసి చైర్మన్లు దోమ ఆనందబాబు, నీరజా ప్రభాకర్,జే వి ఆర్ ప్రాజెక్ట్ అధికారి ఎన్వీఆర్ ప్రష్లద్, సివిల్ ఎస్ ఈ రవికుమార్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, హాజరైన వారిలో ఉన్నారు.

# భానుడి ఉగ్రరూపం

మొదటి పేజీ తరువాయి..

భానుడు ప్రచండ రూపం దాల్చటంతో వాతావరణం నిప్పుల కొలిమిలా మారిపోయి దంచుతున్న ఎండలకు జన జీవనం ఎక్కడికక్కడ స్తంభించి పోయింది.. మండల వ్యాప్తంగా ప్రజలు స్వచ్ఛందంగా అప్రకటిత లాక్ డౌన్ విధించుకున్నారు. ప్రజలు ఇళ్లలోంచి బయటకు వెళ్లక పోవటంతో రహదా రులన్నీ జన సంచారం లేక నిర్మాణ్యుష్యంగా, బోసిపోయినవి. వడగాలుల తీవ్రతకు ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అశ్వాపురం మండలంలో పగటి ఉష్ణోగ్రత ఒక్కసారిగా పెరిగి పోవటంతో దానికి తోడు వడగాలులు తోడవడంతో ప్రజలు ఇళ్లలోంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఉదయం 8 గంటల నుండే భానుడు ప్రతాపం చూపటంతో ఉపాధి హామీ పనులకు వెళ్ళే కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి న అవసరం ఏర్పడింది. సాధారణ పగటి పూట ఉష్ణోగ్రత ఒక్కసారిగా పెరిగిపోవడంతో, పల్లెల్లో వాతావరణం అగ్ని గుండంగా మారి సుమారు 45 డిగ్రీల సమీపానికి చేరువ కావటంతో రహదారులు మళ్ళీ కరోనా వైరస్ సందర్భంగా ప్రభుత్వాలు విధించిన లాక్ డౌన్ రోజులను గుర్తుకు తెస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణం చేసే ప్రయాణికులు చెట్ల నీడనే తమ తావులుగా ఏర్పాటు చేసుకున్నారు. కొన్ని కిలోమీటర్లు మాత్రమే ప్రయాణం సాగించి మాడు మండిపోతుండటంతో ప్రయాణం సాగించలేక ఎక్కడికక్కడ చెట్ల నీడన సేద తీరుతూ ప్రయాణాలను సాగిస్తున్నారు. ధాన్యం కొనుగోలు మందకొడిగా నడుస్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద పొద్దంతా వేచి ఉండటంతో వడదెబ్బ తగిలి అనారోగ్యానికి గురవుతున్నారు. మండలంలో ప్రజలు తమ ఇంట్లో జరిగే శుభకార్యాలను ఎక్కువగా వేసవి కాలంలో నిర్వహించుకుంటారు. గ్రామీణ వాతావరణం కావటంతో సంవత్సరం లో వేసవికాలం మినహాయించి మిగిలిన రోజుల్లో రైతువారి పనులు ఉండటంతో వేసవి కాలం మాత్రమే అనుకూలంగా ఉండటంతో బంధువులందరిని ఆహ్వానించి ఈ రోజుల్లో తమ ఇళ్లలో శుభకార్యాలను జరుపుకుంటారు. కానీ ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో పెరిగిన ఉష్ణోగ్రతకు ప్రజలు ఇబ్బందులు పడలేక తమ శుభకార్యాలను కూడా వాయిదా వేసుకుంటున్నారు.

**పెరుగుతున్న ఉష్ణోగ్రత తో ప్రజల్లో భయాందోళనలు**

పెరుగుతున్న ఉష్ణోగ్రతతో వాతావరణ శాఖ రాష్ట్రంలో రెడ్ అలర్ట్ ప్రకటిం చిన నేపథ్యంలో భవిష్యత్తులో ఏమి జరుగుతుందో అని ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. ముఖ్యంగా రైతులు, వృద్ధులు, ఉపాధి హా మీ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 8 గంటల నుండే ఉష్ణో గ్రత పెరిగిపోవటంతో ప్రజలు ఎండ పెరగకముందే త్వరగా పనులు ముగిం చుకొని సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత కానీ బయటకు రావట్లేదు.

**అధికారుల సూచనలు, జాగ్రత్తలు పాటించాలి : ఎంపిడిఓ ముత్యాలరావు**



పెరుగుతున్న ఉష్ణోగ్రత లకు ప్రజలు అధికా రులు ఇచ్చే సూచనలు, జాగ్రత్తలు పాటించాలని అశ్వాపురం ఎంపిడిఓ ముత్యాలరావు అన్నారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దన్నారు. తాము కూడా ఉపాధి హామీ పనుల వద్ద, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్ లను, త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నామని, ఎవరికైనా వడ దెబ్బ వంటి సూచనలు కనిపిస్తే తక్షణమే వైద్యులను సంప్రదించాలని కోరారు.

# అమాత్యా... ఆలకించండి

మొదటి పేజీ తరువాయి..

ఇతర వ్యాపారాలకు అడ్డాగా నిలిచింది. ప్రస్తుతం ఖమ్మం నగరం దినదిన అభివృద్ధి చెందడంతో వ్యాపారపరంగా నగరం విస్తరించింది. అయినప్పటికీ గాంధీ చౌక్ అంటే ఇప్పటికీ ఒక ప్రత్యేక స్థానం నెలకొంది. ఈ ప్రాంతంలో ఇప్పటికి కూడా దొరకని వస్తువు అంటే ఉండదు. అలాంటి ప్రాంతంలో కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని రకాలుగా అభివృద్ధి చెందింది. ముఖ్యంగా గాంధీచౌక్ సెంటర్ లో హనుమంతుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారు దీంతోపాటు రోడ్లు అభివృద్ధి చేయడం తో ఆయా వ్యాపారాలు గతానికంటే ఎక్కువగా జరుగుతున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం తర్వాత తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఈ ప్రాంతం పై నిర్లక్ష్యం నెలకొందని ఆ ప్రాంతానికి చెందిన స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకనాడు ఖమ్మనికి గుండెకాయగా నిలిచిన ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని స్థానికులు ఆవేదం చెందుతున్నారు. సమస్యలు చెప్పుకుంటున్నప్పటికీ తీర్చేవారు లేరని, ఎవరికి ఏం చెప్పుకోవాలో తెలియని స్థితిలో తామున్నామని ఆ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్‌రావుకి సమస్యలు చెప్పగానే పరిష్కారం అయ్యేయి. కానీ ఆయన అధికార పార్టీకి చెందినవారు కాకపోవడంతో ఆయన పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఆ ప్రాంతానికి చెందిన కొందరు వ్యాపారులు ఆరోపిస్తున్నారు. సమస్య ప్రాధాన్యతను గుర్తించి పరిష్కరించాలి తప్ప సంబంధిత వ్యక్తుల మీద ఉన్న కక్షతో కాదని వారు పేర్కొంటున్నారు.

**రైల్వే శాఖ నిధులు ఇచ్చిన కాలువ పనులు మాత్రం జరగడం లేదు.....**

ఖమ్మం నగరంలో రైల్వే లైన్ విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. విజయవాడ నుండి కాజీపేట వరకు మూడో లైన్ విస్తరణ పనులు గత మూడు సంవత్సరాల నుండి ముందుకు సాగుతున్నాయి. మూడో లైన్ ఏర్పాటు సమయంలో భూములను కోల్పోయిన వారికి నష్టపరిహారాన్ని రైల్వే శాఖ ఇవ్వడం జరిగింది. అయితే ఖమ్మం నగరంలో గాంధీ చౌక్ నుండి ప్రధాన మురుగు కాలువ మున్నేరులో కలుస్తుంది. చర్చి కాంపౌండ్, కమాన్ బజార్ ప్రాంతాల నుండి వచ్చే వరద నీరు మురుగునీరు ఖమ్మం రైల్వే మధ్య గేటు సమీపంలో ఉన్న మురుగు కాలువ నుండి మున్నేరులో కలుస్తుంది. ఈ కాలువ మధ్య గేట్ సమీపము నుండి బంగారం దుకాణాల ముందు భాగం గుండా గాంధీ చౌక్ సాయిబాబా గుడి పక్కన నుండి పిఎస్ఆర్ రోడ్డు గుండా మున్నేరులో కలుస్తుంది. అయితే ఈ కాలువ నిర్మాణానికి రైల్వే శాఖ రెండు కోట్ల రూపాయలను విడుదల చేసింది. అయినప్పటికీ ఈ కాలువ నిర్మాణ పనులు ఇంతవరకు ప్రారంభించలేదు. టెండర్లు ఖరారు అయినప్పటికీ కూడా పనులు ప్రారంభించకపోవడం వెనక ఉన్న మర్మమేమిటో తెలియక స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శంకుస్థాపన చేసి తొమ్మిది నెలలు అవుతున్నా పనులు ప్రారంభం కాలేదు.... ఖమ్మం ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత ఏడాది ఆగస్టు 14వ తేదీన ఈ కాలువ ఆధునీకరణ, సిసి రోడ్ల నిర్మాణానికి గాను 2.25 కోట్లతో నిర్మించ తలపెట్టిన పనులు గాను ఆయన శంకుస్థాపన చేశారు. ఈ నిధుల్లో సుమారు రెండు కోట్లు రైల్వే శాఖ కేటాయించినట్లు శిలాఫలకం మీద పేర్కొన్నారు. అయినప్పటికీ ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు. సదరు మంత్రి శంకుస్థాపన చేసి 9 నెలలు అవుతున్న పనులు మాత్రం ప్రారంభం కాకపోవడం. శోచనీయం. మురుగు కాలువలు, పొగ గొట్టాలతో స్థానికులు సతమతం అవుతున్నారు. బంగారు దుకాణాలకు పేరు గాంచిన గాంధీ చౌక్ ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు చిప్స్ తయారు చేస్తున్నారు. రైల్వే స్టేషన్ సమీపాన సంబంధిత వ్యాపారులు తయారీలో వినియోగిస్తున్న బొగ్గు, ఇతరత్రా వాటితో నిత్యం వచ్చే పొగ స్థానికులను ఇబ్బంది పెడుతుంది. బయటకు రావాలంటేనే జంకు తున్నారు. నగరం నడిబొడ్డున వీటిని ఏర్పాటు చేయడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా మధ్యగేట్ సమీపాన ఉన్న మురుగుదొడ్డ కారణంగా మురుగునీరు రోడ్లపైకి ప్రవహించడంతో స్థానిక వ్యాపా రులు, స్థానిక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక మాజీ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్‌రావు అనేకమార్లు కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు . ఇదే పద్ధతి కొనసాగితే స్థానికులు అందరూ రోడ్లపైకి వచ్చి ఆందోళన చేయాల్సి వస్తుందని స్థానిక బంగారు వ్యాపారులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మాజీ మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి జయంతిని విజయవంతం చేయండి

**మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, దొడ్డ వేణు**

కామేపల్లి, మే 21 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ లో మాజీ మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి జయంతిని శుక్రవారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల కాం గ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ స భ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి కృష్ణరెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి చరణ్ రెడ్డి, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు, సూర్యా పేట కాంగ్రెస్ నేత రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పాలకవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రామ్ రెడ్డి కుటుంబ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



# నకిలీ హెచ్ టి..గ్లైసిల్ పత్తి విత్తనాల అమ్మకాలపై కఠిన చర్యలు.

**పంట పొలాలలో వ్యర్థాలను కాల్చొద్దు.**

**వైరా సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) కరుణశ్రీ.**

ఏన్కూరు,మే 21, ప్రభాత వార్త :

నకిలీ హెచ్ టి.. గ్లైసిల్ పత్తి విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వైరా సహాయ వ్యవసాయ సం చాలకులు (ఏడిఏ) కరుణశ్రీ హెచ్చరించారు. మండల పరిధిలోని రేపల్లెవాడ..మేడిపల్లి గ్రామాలలో ఏడిఏ కరుణ శ్రీ పర్యటించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కరుణ శ్రీ మాట్లాడుతూ..ఈ విత్తనాలు కేంద్ర ప్రభు త్వం ద్వారా ఆమోదించబడనవి..మరియు పర్యావరణానికి హానికరమైనవి కాబట్టి వీటి విక్రయం చట్టరీత్య నేరం అన్నారు. నకిలీ.. గ్లైసిల్ బీటీ పత్తి విత్తనాలు వాడొద్దని రైతులకు ఆమె సూచించారు. అలాంటి విత్తనాలతో పంటల తో పాటు ఆరోగ్యానికి కూడా ముప్పు ఉంటుందని ఆమె అన్నారు. గ్రామాల్లో అలాంటి నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టడంలో మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచులు ప్రధాన బాధ్యత వహించాలని ఆమె కోరారు. గ్రామాల్లో కి వచ్చి నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అలాంటి సంఘటనపై తెలిసిన వెంటనే మండల వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని ఆమె కోరారు

**పంట పొలాల్లో వ్యర్థాలను కాల్చొద్దు.**

పంట కోతల తర్వాత వ్యర్థాలను కాల్చడంతో భూసారానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని కరుణిశ్రీ అన్నారు. గ్రామాల లో రైతులకు వరి కొయ్యలు కాల్చడం..నష్ట నివారణ చర్యలపై సలహాలు సూచనలు ఆమె అందించారు. రైతులు పంట పొలాలలో వ్యర్థాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలని ఆమె అన్నారు. వరి కోయ్య ను కాల్చితే నేలలోని సేంద్రియ పదార్థాలు..పోషకాలు నశిస్తాయని ఆమె అన్నారు. వ్యవసాయ క్షేత్రాలలో కూలీల కొ రత నేపథ్యంలో రైతులు వరి కోత యంత్రాలైన హార్వెస్టర్ లను వినియోగిస్తుండటంతో గడ్డి వినియోగం పూర్తిగా త గ్గి పోయిందని ఆమె అన్నారు. దీంతో పశు సంపద గడ్డిని సేకరించకుండా వదిలేస్తున్నారని ఆమె అన్నారు. దీంతో గ డ్డిని దాహనం చేయడం సరియైన పద్ధతి కాదని ఆమె అన్నారు. దహనం చేయడంతో ముప్పు వాటిల్లే పరిస్థితి నెల కొంటుందని ఆమె హెచ్చరించారు. అదే విధ ంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేసుకోవాలని రైతులకు ఆమెసూ చించారు. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ..రైతు సంక్షేమ శాఖ ద్వారా ఏర్పా టుచేసిన రైతుల డిజిటల్ డేటా బేస్.. ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా రైతుల ఆధార్ నెంబర్..భూమి..ఇతర వివరాలు ఇందులో పొందు పరిచి ఉంటాయని ఆ మె అన్నారు. రిజిస్ట్రేషన్ అయిన అన్నదాతలకు మాత్రమే కేంద్ర ప్రభుత్వ పథకాలు వర్తించే అవకాశం ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, మండల విస్తరణ అధికారులు భాగ్య ల హరి, కోసూరి కరుణాకర్, అశోక్, రైతులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ ప్రమాదంలో యువకుడు మృతి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎటపాక మండలం తోటపల్లి గ్రామానికి చెందిన సాయికిరణ్ (28) అనే యువకుడు మృతి చెందాడు ఇసుకలోడుతో ట్రాక్టర్ నడుపుతూఉండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా కొట్టింది సాయికిరణ్ పై ట్రాక్టర్ పడడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి క్షతగాత్రున్ని వైద్యశాలకు తరలించగా అతను మృతి చెందినట్లు డాక్టర్ ధ్రువీకరించారు జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం ఏఎస్ఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# కెప్టెన్ బంజర లో సుబాబుల్ తోట దగ్ధం

**మంటలను ఆర్పి వేసిన అగ్నిమాపక అధికారులు**

**సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎంపీడీవో రవీందర్, ఎం పి ఓ**

**మల్లెల రవీందర్ బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్**

కామేపల్లి, మే 21 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామంలో గురువారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సుబాబుల్ తోట దగ్ధమైంది. దీంతో భారీగా బాధిత రైతుకు నష్టం వాటిల్లింది. అందుకు సంబంధించిన వివరములు వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. కమ్మ మన్మధరావు కు టుంబానికి సంబంధించిన సుబాబుల్ తోట ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ప్రమాద సమాచారాన్ని స్థానిక సర్పంచ్ అరెం అచ్చమ్మ, పంచాయతీ కార్యదర్శి రామ్ లాల్ అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ ద్వారా తె లి య ం జే శా ర ు. దీంతో హుటాహుటిన అగ్నిమాపక అధికారులు, సిబ్బంది సంఘ టన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. సంఘటన స్థలాన్ని ఎంపీడీవో జీ.రవీందర్, ఎంపీ ఓ మల్లెల రవీందర్ సం దర్శించా రు. అగ్ని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద వివరాలను సంబంధిత ఉన్నత అధికారులకు తెలియజేశారు. బాధిత రైతు కుటుంబానికి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందిం చి ఆదుకోవడం జరుగుతుందని సర్పంచ్ అచ్చమ్మ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. బాధిత రైతు కుటుంబీకులను పరామ ర్శించి అధైర్య పడద్దని అండగా ఉంటా మని పేర్కొన్నారు.



# పదవీ విరమణ పొందిన ఎస్ఐకి సన్మానం

# చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా టౌన్ మే 21 (ప్రభాతవార్త)

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం షేక్ రహీమ్ మారుమూల గ్రామం సిద్దిక్ నగర్ లో పుట్టి 1984 లో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ డిపార్ట్ మెంట్ లో ఉద్యోగం సంపాదించి. అంచలంచెలుగా ఎదిగి ఎస్ ఐ గా ప్రమోషన్ పొంది రిటైర్ మెంట్ అయిన సందర్భంగా గురువారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాలోత్ రాందాస్ నాయక్ నియోజకవర్గ ప్రజలతో కలసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాట్లాడుతూ రహీమ్ 6 సంవత్సరాలు వైరా నియోజకవర్గ ఇంచార్జి గా ఇంటిలిజెన్స్ వ్యవస్థలో పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటా నికి మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో మెలుకువలను తెలియ జేసి కాంగ్రెస్ గెలుపులో రహీమ్ కృషి అభినందనీయమని అన్నారు. ప్రజల అవసరాలను ప్రభుత్వానికి చేరవేసి ప్రజాభిమానిగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడినారు. రిటైర్ మెంట్ అయినాక కూడా రహీమ్ సేవలను ఉపయోగించుకుందామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా హాజరైన నియోజకవర్గ ముఖ్య నాయకులు ఎదునూరి సీతారాములు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కట్ల సంతోష్ వైరా మున్సిపల్ వైస్ చైర్మన్, మచ్చా బుజ్జిబాబు వైరా టౌన్ నాయకులు, కాపామురళీకృష్ణ వైరా మున్సిపల్ చైర్మన్ భర్త, కట్ల రంగారావు టీ పి సి సి జనరల్ సెక్రటరీ, శీలం వెంకట నర్సిరెడ్డి వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు, వడ్డె నారాయణ రావు కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, చెట్టుపల్లి వెంకటేశ్వరరావు ఏన్కూర్ మాజీ జడ్పిటిసి, బానోత్ మంగీలాల్ జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, దార్న రాజశేఖర్ వైరా పట్టణ నాయకులు, స్వర్ణ నరేందర్ ఏన్కూర్ మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.






# భద్రాచలంలో భారీగా గంజాయి పట్టివేత

**ముగ్గురు నిందితుల అరెస్ట్**

**రూ. 6.46 లక్షల విలువైన 12.928 కేజీల గంజాయి స్వాధీనం**

**బైక్, రెండు మొబైల్ ఫోన్లు సీజ్.. నిందితులకు రిమాండ్**

**యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు**

**భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్**

భద్రాచలం, ప్రభాత వార్త :

భద్రాచలం పరిసర ప్రాంతాల్లో పోలీసులు జరిపిన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. ఒడిస్సా నుంచి అక్రమంగా తరలిస్తున్న దాదాపు రూ. 6.46 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకుని, ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి...

భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి భద్రాచలం పట్టణ ఎస్సై పి. శ్యాం ప్రసాద్ తన సిబ్బందితో కలిసి భద్రాచలం ఊరు చివరన ఉన్న కొల్లుగూడెం వెళ్లే ర్యాంప్ వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కూనవరం రోడ్డు వైపు నుండి




భద్రాచలం వైపు వస్తున్న ఒక మోటార్ సైకిల్‌ను ఆపి తనిఖీ చేశారు.

ఈ తనిఖీల్లో బైక్‌పై ప్రయాణిస్తున్న భద్రాచలానికి చెందిన మురళీకృష్ణ, దుమ్ముగూడెం మండలానికి చెందిన గుండి వంశీకృష్ణ, తెల్లం ముఖేష్‌లను విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఒడిస్సాకు చెందిన విక్రమ్, శంకర్ అనే వ్యక్తుల వద్ద నుండి ప్రభుత్వ నిషేధిత గంజాయిని కొనుగోలు చేసి, భద్రాచలానికి అక్రమంగా తరలిస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నారు.

నిందితుల వద్ద ఉన్న 12.928 కేజీల బరువు గల 2 గంజాయి ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ సుమారు రూ. 6,46,400లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. గంజాయితో పాటు రవాణాకు ఉపయోగించిన మోటార్ సైకిల్, నిందితుల వద్ద ఉన్న 2 మొబైల్ ఫోన్లను పంచనామా ద్వారా సీజ్ చేశారు.

ఈ ఘటనపై భద్రాచలం పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ వి. సతీష్ కేసు నమోదు చేయగా, దుమ్ముగూడెం ఇన్స్పెక్టర్ (భద్రాచలం ఇంచార్జ్) వెంకటప్పయ్య నిందితులు ముగ్గురిని అదుపులోకి తీసుకుని రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించారు.

**తల్లిదండ్రులు నిఘా ఉంచాలి: డీఎస్పీ హెచ్చరిక**

ఈ ఉదంతంపై భద్రాచలం డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసినా, తాగినా, లేదా అందుకు సహకరించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయం, రవాణా, నిల్వ గురించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ స్పష్టం చేశారు.

# భద్రాద్రిలో పునర్వసు వేడుకలు

## గిరి ప్రదక్షిణ, తిరువీధి సేవల్లో పాల్గొన్న భక్తజనం

## వైభవంగా సీతారాముల కళ్యాణం

భద్రాచలం, ప్రభాతవార్త :

దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి గాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో గురువారం స్వామివారి జన్మ నక్షత్రమైన పునర్వసు నక్షత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంతో విశిష్టత కలిగిన ఈ పునర్వసు నక్షత్రం రోజున స్వామి వారి కృపాకటాక్షాల కోసం అధిక సంఖ్యలో భక్తులు వస్తారనే అంచనా మేరకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి (ఈ వో ) కే.దామోదర్ రావు వెల్లడించారు. ప్రత్యేక ఉత్సవాలను ఏర్పాటు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉదయం దేవస్థానం చుట్టూ భక్త రామదాసు పదవతరం వారసులైన కంచర్ల శ్రీనివాసరావు యొక్క భక్త రామదాసు ట్రస్ట్ కొత్తగూడెం భక్త బృందం, భక్తులతో కలిసి దేవస్థానం అధికారులు గిరిప్రదక్షిణ చేశారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తులతో కనులపండువగా సాగే తిరువీధి సేవ (నగర సంకీర్తన) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో దామోదర్ రావు మాట్లాడుతూ, జీవితంలో కోల్పోయిన వైభవాన్ని, ప్రశాంతతను తిరిగి పొందడానికి (పునర్వైభవం) ఈ నక్షత్ర వేడుకల్లో పాల్గొనడం ఒక సువర్ణావకాశంగా భక్తులు విశ్వసిస్తుంటారని, కావున ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు అయ్యారని తెలియజేశారు.

**వైభవంగా సీతారాముల కళ్యాణం**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అలాగే బేడా మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. ముందుగా విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, స్వామివారి అమ్మవారి ప్రవరలు, యోత్ర ధారణ, కంకణదారణ, యజ్ఞోపవీత ధారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, మంగళాష్టకాలు, వేద ఆశీర్వచనం, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులకు స్వామి వారి పట్టు వస్త్రాలు, మహా లడ్డు ప్రసాదం, అక్షతలు వితరణ గావించారు.



# భద్రాచలం బీఆర్ఎస్ ఇన్‌చార్జిగా రావులపల్లి రాంప్రసాద్

## అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు నియామకం

## నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణుల సంబరాలు

భద్రాచలం, ప్రభాతవార్త :

భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జిగా సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ నియమితులయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా, ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సభ్యత్వ నమోదు ప్రక్రియను పురస్కరించుకుని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) గురువారం రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలను ప్రకటిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా భద్రాచలం నియోజకవర్గ బాధ్యతలను రావులపల్లి రాంప్రసాద్‌కు అప్పగించారు.==

**హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు**

రావులపల్లి రాంప్రసాద్ నియామకం పట్ల భద్రాచలం



నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడికి ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల అధినేత కేసీఆర్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాంప్రసాద్ నేతృత్వంలో రాబోయే రోజుల్లో భద్రాచలంలో పార్టీ మరింత పటిష్టంగా ఎదుగుతుందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేశాయి.

ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. రాంప్రసాద్‌కు నియోజకవర్గ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు ఫోన్ ద్వారా, ప్రత్యక్షంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# దేశ సమగ్రతకు, శాంతికి రాజీవ్ గాంధీ జీవితం అంకితం

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :

భారత మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి (ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం) సందర్భంగా భద్రాచలంలో ఆయనకు ఘన నివాళులర్పించారు. గురువారం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మరియు కునవరం రోడ్డులో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవిత, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూనెం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవితలు మాట్లాడుతూ.. దేశ సమగ్రత, శాంతి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. సాంకేతిక రంగంలో దేశాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని దేశవ్యాప్తంగా ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటిస్తున్న తరుణంలో.. ప్రతి భారతీయుడు హింసకు వ్యతిరేకంగా, శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని పరిరక్షించేందుకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. సమైక్యతే మన శాంతి, శాంతియుత భారతమే మన లక్ష్యం అన్న దృఢ సంకల్పంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, బొంబోతుల రాజీవ్, నర్రా రాము, అరికెల్ల తిరుపతి రావు, భీమవరపు వెంకటరెడ్డి, చుక్కా సుధాకర్, దుద్దుకురి సాయిబాబా, దరపునేని రాంబాబు, పడిసిరి శ్రీనివాస్, చింతాడి రామకృష్ణ, గుండెపెల్లి హనుమంతురావు, ఎండి భషీర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల వెంకట్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి మాచినేని భాను, ఏలురి రాము, మహిళా నాయకురాలు ములకలపల్లి మదారి తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు తెల్లం హరికృష్ణ ఆధ్వర్యంలో భారత దేశ మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ మాట్లాడుతూ దేశానికి ఐటీ రంగాన్నిపరిచయం చేసిన మహోన్నతనాయకుడు రాజీవ్ గాంధీ అని ఆయన ఆశయాలు మనందరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ జిల్లా నాయకుడు లంక శ్రీనివాసరావు పిలక వెంకటరమణారెడ్డి మాజీ జెడ్పిటిసి అన్నే సత్యనారాయణమూర్తి సర్పంచ్ పోడియం సుబ్బారావు ఉప సర్పంచ్ శ్రీధర్ మాజీ ఎంపీటీసీ తెల్లం భీమరాజు మాజీ సర్పంచ్లు మట్ట శివాజీ వర్ష చిన్నారావు యూత్ ఉపాధ్యక్షులు కారం నవీన్ కాంగ్రెస్ నాయకులు లంక శివ కోడి చంటి మట్టశేఖర్ బాబు శేఖర్ కెల్లశేఖర్ గడ్డం బాలాజీ జీరీ సత్యనారాయణ నరేందర్ వెంకటేష్ జంపన్న గోసంగి లక్ష్మణ్ తోట రమేష్ చంటి అర్జున్ రావు శ్రీను మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు






# రైతులకు న్యాయం చేయాలి

## సబ్ కలెక్టర్‌కు బీజేపీ వినతిపత్రం

భద్రాచలం క్రైమ్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోని ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర గందరగోళాన్ని, మౌలిక వసతుల లేమిని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో కనీస మౌలిక వసతులు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరుగు, తేమ శాతం పేరుతో అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై అన్నదాతలను నిలువునా ముంచుతున్నారని, దీనివల్ల రైతులకు భారీగా నష్టం వాటిల్లుతోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, అన్ని కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో తెరిపించాలని డిమాండ్ చేశారు. నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా, వారికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు మునిశెట్టి రామ్మోహన్, ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల చంద్రశేఖర్, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు షేర్ శ్రీనివాస్, అల్లాడి వెంకట సుబ్బారావు, యువమోర్చా నాయకులు ములిసెట్టి నిఖిల్, అన్నం హరీష్, అన్నం సాయి లక్ష్మణ్, వీరవేణి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.




# గౌరవరంలో ప్రత్యేక వైద్య శిబిరం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

మండల పరిధిలోని పర్ణశాల పి హెచ్ సి ఆధ్వర్యంలో గౌరవరం గ్రామపంచాయతీలోని గౌరవరం గ్రామంలో పిఎం జన్ భాగిదారి అభియాన్ కార్యక్రమం భాగంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మారుమూల ప్రాంతంలో గల గిరిజనులకు ఆరోగ్య సేవలు అందే విధంగా బీపీలు షుగర్లు మరియు క్యాన్సర్లు మరియు ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి ఆరోగ్య పరీక్షల చేసే నిమిత్తం హెల్త్ క్యాంపు నిర్వహించారు సీజనల్ వ్యాధులు వడదెబ్బ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పి హెచ్ సి డాక్టర్ సచిన్ గ్రామ సర్పంచ్ రవి వర్మ హెచ్ ఏ నాగేశ్వరరావు ఎం ఎల్ హెచ్ పి శిరీష మరియు గ్రామ కార్యదర్శి స్రవంతి మరియు ఆశాలు గ్రామస్తులు పాల్గొన్నారు



# చిరు వ్యాపారస్తులకు గొడుగుల పంపిణీ

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :

భద్రాచలం ఎండ తీవ్రత నుంచి రక్షణ కల్పించేందుకు డాక్టర్ పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ విష్ణు మొలకల వరలక్ష్మి తండ్రి జ్ఞాపకార్థం గురువారం గొడుగులను సాయిబాబా ఆలయం వద్ద చిరు వ్యాపారస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం చిరు వ్యాపారస్తులకు గొడుగులు అందజేయడం ఆనవాయితీగా కొనసాగు తోందన్నారు. ఈ ఏడాది వ్యాపారస్తులకు గొడుగులను అందజేసినట్లు తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారానే సమాజానికి సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకుడు కడాలి నాగరాజు, సాయిబాబా ఆలయ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# కొనుగోలులో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలి

### గోడౌన్లలో నిల్వలను శాస్త్రీయ పద్ధతుల్లో భద్రపరచాలి

### వ్యవసాయ కమిటీ మార్కెట్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**లక్ష్మీదేవిపల్లి, మే 21 ప్రభాతవార్త:** లక్ష్మీదేవిపల్లి, మండలం కొత్తగూడెం వ్యవసాయ కమిటీ మార్కెట్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కెట్ యార్డులో కొనసాగుతున్న మొక్క జొన్న కొనుగోలు, నిల్వలు, అన్‌లోడింగ్ ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ మండలాల నుంచి రైతులు మొక్కజొన్నతో మార్కెట్ యార్డుకు తీసుకొచ్చిన ట్రాక్టర్లు, లారీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కమిటీ గోడౌన్లలో అందుబాటులో ఉన్న నిల్వ సామర్థ్యం, గోడౌన్ల వినియోగం, రవాణా ఏర్పాట్లు, హమాలీల అందుబాటు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వ్యవసాయ కమిటీ మార్కెట్‌లో సుమారు 2500 మెట్రిక్ టన్నుల గోడౌన్ సామర్థ్యం అందుబాటులో ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, గుండాల మండలాలకు చెందిన మొక్కజొన్నను ఈ మార్కెట్‌కు మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు. మార్కెట్ యార్డులో మొక్కజొన్న బస్తాల అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్, వివిధ మండలాల నుంచి వచ్చిన ట్రాక్టర్లు, లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎక్కువసేపు నిరీక్షించాల్సిన పరిస్థితి లేకుండా అవసరమైన



హమాలీలు, యంత్ర సామగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రస్తుతం సుమారు 110 మంది హమాలీలు విధుల్లో ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. అవసరమైతే అదనపు హమాలీలను ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొక్కజొన్న బస్తాల తూకం, నిల్వ, రవాణా ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలని, గోడౌన్లలో నిల్వలను శాస్త్రీయ పద్ధతుల్లో భద్రపరచాలని అధికారులకు సూచించారు. మార్కెట్ యార్డులో రైతులకు తాగునీరు, నీడ, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో తాసిల్దార్ శిరీష, వ్యవసాయ, మార్కెట్ శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కార్మికుల సంఖ్యను పెంచాలి

### పనిస్థలాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలి

### హేమచంద్రపురంలో ఉపాధి పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



**లక్ష్మీదేవిపల్లి, మే 21 ప్రభాతవార్త:** లక్ష్మీదేవిపల్లి, మండలం హేమచంద్రపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న ఏం ఐ ట్యాంక్ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం పరిశీలించారు. గ్రామ శివారులో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లిన కలెక్టర్ అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి వారికి వేతనాలు సకాలంలో అందుతున్నాయా, పనుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో పనిస్థలాల్లో కార్మికులకు తాగునీరు, నీడ కోసం టెంట్లు, ప్రథమ చికిత్స పెట్టెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పని సమయంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆక్టివ్ జాబ్ కార్డుల వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 300 జాబ్ కార్డులు ఉండగా ప్రస్తుతం 146 మంది మాత్రమే పనులకు హాజరవుతున్నారని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, ఉపాధి హామీ పనులపై గ్రామస్థులకు మరింత అవగాహన కల్పించి అర్హులైన ప్రతి కుటుంబం నుంచి ఎక్కువ మంది పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కార్మికుల సంఖ్యను పెంచి గ్రామీణ కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మరింత విస్తరించేలా చూడాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాస్టర్ కార్డులు పరిశీలించి ఒక కుటుంబం నుంచి ఎంతమంది పనులకు వస్తున్నారు, పని దినాలు సక్రమంగా నమోదవుతున్నాయా అనే అంశాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. పనుల నిర్వహణలో పారదర్శకత పాటించాలని, ప్రతి కార్మికుడి హాజరు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పనులు గ్రామాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలని, నీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తూ పనులను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సర్పంచ్ కంగాల అంజలి డిఆర్డిఓ విద్యాచందన, తాసిల్దార్ శిరీష, పంచాయతీ సెక్రటరీ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

### పర్యాటక వారోత్సవాల్లో భాగంగా గోడపత్రిక ఆవిష్కర ణ జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, మే 21 ప్రభాతవార్త:** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న పర్యాటక వారోత్సవాల సందర్భంగా జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఐడిఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, పర్యాటక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో సహజ సిద్ధమైన అటవీ ప్రాంతాలు, జలాశయాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, పర్యావరణ పర్యాటక ప్రాంతాలు విస్తారంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన కిన్నెరసాని, భద్రాచలం దేవస్థానం, తుమ్మలచెరువు, బెంగాలపాడు, పర్ణశాల తదితర ప్రాంతాలను సోషల్ మీడియా వేదికల ద్వారా దేశవ్యాప్తంగా ప్రజలకు చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు తమ వీడియోలు, ఫొటోలు, ప్రత్యేక కథనాల ద్వారా పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. జిల్లాలో పర్యాటక రంగ



అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, చిన్న వ్యాపారులు, హస్తకళాకారులు, గిరిజన ఉత్పత్తుల విక్రేతలకు ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాల సహజ సౌందర్యం, ఆధ్యాత్మిక ప్రాధాన్యత, చారిత్రక విశేషాలను ఆకర్షణీయంగా ప్రజలకు చేరవేస్తే మరింత మంది పర్యాటకులు జిల్లాకు వచ్చే అవకాశముందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా పర్యాటక ప్రాంతాల ప్రచారం వేగంగా విస్తరిస్తోందని, యువత ఎక్కువగా డిజిటల్ వేదికలను వినియోగిస్తున్న నేపథ్యంలో ఇన్‌ఫ్లుయెన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రత పరిరక్షణ, ప్రకృతి సంరక్షణ, స్థానిక సంప్రదాయాలకు గౌరవం కల్పించేలా ప్రచారం చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి పర్యాటక ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పర్యాటక వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని పర్యాటక ప్రాంతాల విశేషాలు, చారిత్రక ప్రాధాన్యత, సందర్శనీయ స్థలాల వివరాలతో రూపొందించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ, జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి , వివిధ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# నేడు కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా స్థాయి కార్యక్రమం

**కొత్తగూడెం టౌన్, మే 21 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అధికారులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రముఖులు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరుతున్నారు.

# కోడిగుడ్ల ట్రేల ఫ్యాక్టరీని ప్రారంభించిన మేయర్



**లక్ష్మీదేవిపల్లి, మే 21 ప్రభాతవార్త:** మండలంలోని హేమచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలోని రైల్వే ట్రాక్ దగ్గరలో నూతనంగా నిర్మించిన కోడిగుడ్ల ట్రేల ఫ్యాక్టరీని జి ఆర్ కె ఇండస్ట్రీస్ నీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్ లు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఇద్దరు కలిసి మొదటి ప్రింట్లను తీసి లాంచనంగా ప్రారంభించి మాట్లాడారు. పారిశ్రామిక అభివృద్ధి ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యం అని, నిరుద్యోగులు, యువత ఉద్యోగాల కోసమే జీవితాన్ని వెచ్చించకుండా స్వయంకృషితో ఎదిగిన వారు ప్రభుత్వ సహకారాలు తీసుకొని చిన్నచిన్న పరిశ్రమలు నెలకొల్పి వారు బతకడంతో పాటు నలుగురు ఉపాధి చూపెట్టడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని, అందులో భాగంగా చిన్న తరహా పరిశ్రమను ఏర్పాటు చేసిన జిఆర్కె ఇండస్ట్రీస్ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించడం జరిగింది.

# సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**రుద్రంపూర్, మే 21 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో వీకేసీఎం ప్రాజెక్టు ప్రభావిత, పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా పెనగడప గ్రామ పంచాయతీ కార్యాలయం



వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు గ్రామ ప్రజలకు రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులు అందజేశారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. సింగరేణి సంస్థ ప్రజల ఆరోగ్య సంక్షేమానికి కట్టుబడి ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి మాట్లాడుతూ... గ్రామ ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపించి, ఇలాంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. వీకేసీఎం ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహ రావు మాట్లాడుతూ... ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ విక్టర్, ఏఐటీయూసీ నాయకులు ఎం.ఆర్.కే ప్రసాద్, ఐఎన్టీయూసీ నాయకులు గోపు కుమార్, ఇతర వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

పాల్వంచ క్రైమ్, మే 21 ప్రభాతవార్త: రాబోయే బక్రీద్ పండుగ దృష్ట్యా పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి,శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం రాత్రి పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నాగారం వద్ద ఏర్పాటు చేసిన చెక్పోస్టును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్పోస్టు వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. పండుగ నేపథ్యంలో పశువులను అక్రమంగా తరలించే వాహనాల తనిఖీ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇతర ప్రాంతాల సరిహద్దుల నుండి జరిగే పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాత్రి సమయాలలో విధులు నిర్వహించు సిబ్బంది డ్రాగన్ లైట్, బ్యాటన్ క్యారీ చెయ్యాలని, రిఫ్లెక్టివ్ జాకెట్స్ ధరించాలని, బారికేట్స్ ను ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. వాహన తనిఖీ సమయాలలో వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత పత్రాలను చెక్ చేయాలని, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ



సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అక్రమ రవాణా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ద్వారా తెలియజేయాలని కోరారు. ఎవరూ కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదు. ఎవరైనా చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## బసవతారక కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరో ముందడుగు

-విద్యుత్ సమస్య పరిష్కారం - సెంట్రల్ లైటింగ్ టెస్టింగ్

పాల్వంచ ,మే 21,ప్రభాత వార్త : బసవతారక కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సర్పంచ్ జరుపుల కాశమ్మ ఎన్పీడీసీఎల్ అధికారులతో రాత్రి సమయంలో సంప్రదించారు. సమస్యను వెంటనే గుర్తించిన ఎన్పీడీసీఎల్ అధికారులు తక్షణమే స్పందించి 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు కొత్త విద్యుత్ లైన్‌ను వేయించారు.ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మహేందర్, డీఈ నందయ్య, ఏడీఈ రైమన్ హుస్సేన్, ఏఈ రవీందర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, లైన్‌మన్ అబ్దుల్లా తదితర సిబ్బంది పాల్గొని పనులను పూర్తి చేశారు. విద్యుత్ సమస్యను త్వరితగతిన పరిష్కరించిన ఎన్పీడీసీఎల్ శాఖ అధికారులకు గ్రామ సర్పంచ్ జరుపుల కాశమ్మ, పంచాయతీ కార్యదర్శి



అజ్మీర రాంబాబు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థకు టెస్టింగ్ నిర్వహించి, వీధి వెలుగుల పనితీరును పరిశీలించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు గ్రామపంచాయతీ నిరంతరం కృషి చేస్తోందని సర్పంచ్ తెలిపారు.

# రైతు సమస్యల పరిష్కారంపై బీజేపీ ఆధ్వర్యంలో వినతి

లక్ష్మీ దేవిపల్లి, మే 21 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం జిల్లా పార్టీ సూచనల మేరకు లక్ష్మీ దేవిపల్లి మండల తహసిల్దార్ కి మండల పార్టీ తరఫున మండల అధ్యక్షుడు రెడ్డెం నవీన్ కుమార్ ఆధ్వర్యంలో రైతు సమస్యల పరిష్కారంపై వినతి పత్రాన్ని ఇవ్వటం జరిగింది. ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం రైతుల పాలిట శాపంగా మారిందని, దళారులకు కొమ్ముకాస్తూ తేమ పేరుతో, తరుగు పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారని పేర్కొనడం జరిగింది. రైతులు పంటను మార్కెట్ కు తేవటానికి తేమ శాతం చూసి పాస్ అయితే టోకెన్ జారీ చేస్తున్నారు. ఆ టోకెన్ జారీ చేసిన తర్వాత రెండు నుంచి మూడు రోజులలో మార్కెట్లో పంటను దిగుమతికి అనుమతిస్తున్నారు. అనుమతించిన రోజున పంటను తెస్తే ఆన్లైన్ పేరుతో హమాలీ కొరతతో ఆరోజు మొత్తం రైతులు పడిగాపులు కాయల్సి వస్తుంది. మార్కెట్లో దిగుమతి చేసిన తర్వాత లారీల కొరత మరొక పెద్ద సమస్యగా మారి ఎగుమతికి ఒకటి నుండి కొన్ని సందర్భాల్లో వారం రోజుల వరకు సమయం పట్టడం, ఎగుమతి చేసే వరకు రైతుదే బాధ్యత కావడం వల్ల దానికి కాపలా కాయడం రైతుకు భారంగా



మారుతుంది. అకాల వర్షాలు వస్తే కనీసం తార్పలిన్లు, పట్టాల సౌకర్యం కూడా ఇవ్వటం లేదు. ఇంత చేసిన రైతుకు డబ్బుల చెల్లింపులకు నెల వరకు సమయం పట్టడం దారుణమైన విషయమని పేర్కొనడం జరిగింది. అలాగే కాంటాలు,గోనె సంచుల కొరతను పరిష్కరించడం, రైతుల దూరాభారం రీత్యా నీరు, నీడ వంటి సౌకర్యాలను కల్పిస్తూ ఒకటి రెండు రోజుల్లోనే కొనుగోలు ప్రక్రియ మొత్తం పూర్తిచేయాలని, కొనుగోలు చేసిన 24 గంటల్లోగా చెల్లింపులను చేయాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కవిత, కళావతి, పవన్, రఘు, కుమారస్వామి పాల్గొనడం జరిగింది.

## దేశ ఖ్యాతిని అంతర్జాతీయంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ

డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల...

పాల్వంచ టౌన్, మే 21 ప్రభాతవార్త: భారతదేశ ఖ్యాతిని అంతర్జాతీయంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని డీసీఎంస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత మాజీ ప్రధాని, భారతరత్న దివంగత రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ కి ఘనంగా నివాళులర్పించారు. గురువారం పట్టణ పరిధిలోని రాజీవ్ కూరగాయల మార్కెట్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కొత్వాల తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కూరగాయల మార్కెట్ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశం కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... దేశాభివృద్ధికి, పేదల సంక్షేమానికి ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసినప్పుడే



రాజీవ్ కు ఘన నివాళి...అఖిల భారత కాంగ్రెస్ నేత, రాజీవ్ కుమారుడు రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేసినప్పుడే రాజీవ్ గాంధీకి ఘనమైన నివాళి అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దంతెబోయిన నరేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణారావు, కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, వై. వెంకటేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, చింత నాగరాజు, ఎస్. కె. ఖాజామియా, బొశెట్టి సాంబయ్య, సయ్యద్ కరీం, బూసి శ్రీనివాస్, ఎస్. కె. బాషా, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, షఫీ, రఫి, కూరగాయల మార్కెట్ కమిటీ నాయకులు శివ, సత్యనారాయణ, కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ

## నేడు, రేపు నీటి సరఫరా బంద్

పాల్వంచ టౌన్, మే 21 ప్రభాతవార్త: కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ పట్టణం బీసీఎం రోడ్డు అంబేద్కర్ సెంటర్ ప్రధాన కూడలి వద్ద మంచినీటి పైప్ లైన్ మరమ్మత్తుల పని జరుగుతున్నదని, శుక్ర, శనివారం రెండు రోజులు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కమిషనర్ సుజాత తెలిపారు. ఈ విషయాన్ని పాల్వంచ పట్టణ ప్రజలు గమనించి తమకు సహకరించాలని కోరారు.

## జిల్లా మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ గా ఎం.డి మజీద్

కొత్తగూడెం టౌన్, మే 21 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ గా ఎం.డి మజీద్ ను కాంగ్రెస్ ప్రభుత్వ శాఖ డిస్ట్రిక్ట్ మైనారిటీ ప్రెసిడెంట్ ఎండి. మహమూద్ ఖాన్, కాంగ్రెస్ డిసిసి ప్రెసిడెంట్ దేవి ప్రసన్న, నియోజకవర్గ ప్రెసిడెంట్ గౌస్, ఐఎన్టియూసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో ఎన్నో పదవులు చేపట్టి మంచి పేరు తెచ్చుకున్న సీనియర్ కాంగ్రెస్ నేత మజీద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది, వారు ఏ పనినైనా అంకిత భావంతో ముందుండి నడిపిస్తారని మైనార్టీ లో వున్నా పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రజా పాలనలో వారిని ఆదుకుంటారని వారి ఈ సందర్భంగా తెలియజేశారు. టౌన్ ప్రెసిడెంట్ మజీద్ మాట్లాడుతూ... నాకు ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రులకు మైనారిటీ చైర్మన్ మహమూద్, కాంగ్రెస్ నాయకులందరికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకునూరి కనకరాజు, ఖమర్, గౌస్, మైనుద్దీన్, రషీద్ ఖాన్,నగేష్, గౌస్ యండి, మోలాలి, అజ్జు, కాంగ్రెస్ నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 21:



భారతదేశ మాజీ ప్రధానమంత్రి, ఆధునిక సాంకేతిక విప్లవకారుడు, స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోతు మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. దేశ సమగ్రత, శాంతి కోసం ఆయన చేసిన త్యాగాలను ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, సర్పంచులు దుర్గా భీమారావు, మంగీలాల్ నాయక్, నవీన్, ప్రసాద్, నాయకులు లచ్చు నాయక్, కొలిపాక వెంకటేశ్వర్లు, అమ్ము, శ్రీను, రామిశెట్టి నాగేశ్వరరావు, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# నేనే రాజు నేనే మంత్రి

**అధికారులందరూ నా జేబులోని వారే అంటున్న గుత్తేదారు? ప్రెసిడెంట్ ఎవరైనా పెత్తనం నకిలీ సభ్యునిదే?ఇన్సూరెన్స్ పేరిట సభ్యుల నుంచి అక్రమ వసూళ్లు?తొవ్విన కొద్ది వస్తున్న సొసైటీ లీలలు ఎన్నెన్నో?**

**బోనకల్, ప్రభాతవార్త :**

ఒకప్పుడు ఐకమత్యంతో జలపుష్పాలు వేట సాగించిన ఆ చెరువు నేడు దళారుల కబంధ హస్థాలల్లో బందీ అయింది, అసలైన మత్యకారులకంటే నకిలీ సభ్యులు అడ్డదారిలో చేరిపోయి అర్హులకు సభ్యత్వం రాకుండా చేయటం వలన అర్హత కలిగిన యువత అసహనంతో ఉన్నారు,కలకోట చేపల సొసైటీ వి49 లో నకిలీ సభ్యుల వార్తా కథనానికి స్థానిక యువత స్పందించి సోషల్ మీడియా వేదికగా స్టేటస్లు పెట్టుకొని వాస్తవాలను వ్రాసినందుకు స్టానిక జర్నలిస్టును అభినందించారు, అయినా స్థానిక అధికారులు మోనం వహించటం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు, గుత్తేదారు నేనే మంత్రి నేనే రాజు అన్నట్లు, అధికారులందరూ నా జేబులోనే ఉన్నారని నన్ను ఎవరు ఏమి చేయలేరని కొన్ని ఏళ్లుగా నిరాటంకముగా జల పుష్పాల వేటకై పూర్తిగా నీళ్ల వదులుతూ రైతులకు నష్టం కలిగిస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటున్నారని గతంలో ఈ గుత్తేదారు ఒక్కడే కాంట్రాక్టర్ గా అవతారమెత్తి చెరువులో జల పుష్పాలను పట్టించేవాడు ఇప్పుడు స్థానికంగా ఉన్న నకిలీ సభ్యుని భాగస్వామ్యంతో చెరువులో చేపల మీద పెత్తనం చెలాయిస్తున్నాడని నిబంధనలకు విరుద్ధంగా ప్రతి ఏటా ఈ తంతు జరుగుతున్న నీటిపారుదలశాఖ అధికారుల వైపల్యం వలన రైతులు నష్టపోతున్నారు,అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరించడం పట్ల మత్స్యశాఖ అధికారులకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో వీరికి ఆమ్యామ్యా సంబంధాలు ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**ప్రెసిడెంట్ ఎవరయినా పెత్తనం నకిలీ సభ్యునిదే**

కలకోట హరిజన చాపల సొసైటీలో ప్రెసిడెంట్ గా ఎవరు ఎన్నికైనప్పటికి మీసేవ నిర్వాహకుడైన నకిలీ సభ్యుని హవా మాత్రం కొనసాగుతూనే ఉందని పలువురు ఆరోపిస్తున్నారు, సభ్యుల్లో సింహభాగం నిరక్షరాస్యులు కావడంతో వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని తన పెత్తనం కొనసాగిస్తున్నాడు, ఆనాటి జిల్లా మత్యశాఖ అధికారి ఆంజనేయులు ద్వారా నకిలీ సభ్యత్వం పొంది కాంట్రాక్ట ర్ గా రూపాంతరం చెందాడని స్థానికులు ఆరోపిస్తున్నారు,అర్హత లేని ఈ నకిలీ సభ్యుని గతంలో మత్స్య శాఖ సమావేశానికి ఢిల్లీ పంపించారంటే జిల్లా మత్స్యశాఖ అధికారులతో ఇతనికున్న లోపాయకార ఒప్పందం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు,ఈ నకిలీ సభ్యుడు అధికారులకు కాంట్రాక్టర్లకు మధ్య బ్రోకర్ గా వ్యవహరిస్తూన్నాడని పలువురు ఆరోపిస్తున్నారు

**జిల్లాలో గత అయిదేళ్లలో మత్యశాఖలో విడుదలైన నిధులపై విచారణ చెయ్యాలి**

నకిలీ సభ్యుడు, గుత్తేదారు కలిసి ప్రభుత్వం నుంచి వచ్చే ప్రధానమంత్రి మత్స్య సంయోజన, నీలి విప్లవం, రాష్ట్రీయ మత్స్య యోజన, లాంటి పలు పథకాల లబ్ధిని కొల్లగొడుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు, రాష్ట్ర మత్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,ఖమ్మం జిల్లా కలెక్టర్ జిల్లాలో మత్య శాఖ ద్వారా పలు సంక్షేమ పథకాల నిధుల విడుదలపై విచారణ జరిపి వాస్తవాలను తెలియ పరచాలని పలువురు కోరుతున్నారు,వీరు ఆదాయానికి మించిన ఆస్తులు ద్వారా భూములు సైతం కొనుగోలు చేశారని చర్చ జరుగుతుంది,నకిలీ సభ్యుని ప్రోత్సాహంతో పలు ప్రైవేటు చెరువుల యజమానులు సైతం ఇస్టాను రీతిగా సహజ వనరులను కలుషితం చేస్తున్నారు ,చెరువులపై పెత్తనం చేస్తూ సభ్యులకు నష్టం కలిగిస్తున్నారని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు

**ఇన్సూరెన్స్ పేరిట సభ్యుల నుంచి డబ్బులు వసూలు**

ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా హరిజన మత్య పారిశ్రామిక సొసైటీ వి49 లో 206 మంది సభ్యుల్లో ప్రతి సభ్యుడు నుంచి వెయ్యి రూపాయలు ఇన్సూరెన్స్ పేరట అక్రమంగా వసూలు చేసి సొంతానికి వాడుకున్నట్లు పలువురు సభ్యులు ఆరోపిస్తున్నారు, కొంతమంది సభ్యులు ఇన్సూరెన్స్ పేరిట వసూలు చేసిన డబ్బులు గురించి నకిలీ సభ్యుని నిలదీసినట్లు పలువురు చర్చించుకుంటున్నారు, గతంలో పలు స్కీముల ద్వారా లబ్దిని పొందెందుకు ప్రతి ఒక్క సభ్యుల నుంచి కొంత భాగం వసూలు చేసి జిల్లా అధికారులకు ఇచ్చారని పలువురు ఆరోపిస్తున్నారు, ఇవ్వకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు తమకు అందవేమోనని అంతేనకాడికి ముట్ట చెబుతున్నారని బాహాటంగా చర్చించుకోవడం కోసమెరుపు. జిల్లా కలెక్టర్ స్పందించి సొసైటీ పై తగు విచారణ చేసి నకిలీ సభ్యులను తొలగించి,గుత్తేదారిపై తగు చర్యలు తీసుకుని మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**మధిర మే 21 ప్రభాతవార్త**



భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతిని గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ , మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు పాల్గొని రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఆధునిక భారత నిర్మాణానికి, సమాచార సాంకేతిక విప్లవానికి, యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించడంలో రాజీవ్ గాంధీ గారి పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాజీవ్ గాంధీ గారు పనిచేశారని గుర్తుచేశారు. నేడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కూడా అదే ఆశయాలతో ముందుకు సాగుతోందని తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో మధిర నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు.రాజీవ్ గాంధీ గారు కలలు కన్న సామాజిక న్యాయం, యువత సాధికారత, గ్రామ స్వరాజ్య లక్ష్యాలను కాంగ్రెస్ పార్టీ నేటికీ కొనసాగిస్తోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత రామనాథం, వైస్ చైర్మన్ కోన ధని కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు సెక్రటరీ పులిబండ్ల చిట్టిబాబు.. మాజీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి అద్దంకి రవికుమార్ తూమాటి నవీన్ రెడ్డి గ్రామ సర్పంచులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, డివిజన్ కమిటీ అధ్యక్షులు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## బీజేపీ నూతన పట్టణ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు ఎన్నిక

**కొత్తగూడెం టౌన్, మే 21 ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం నూతన పట్టణ ప్రధాన కార్యదర్శులు, పట్టణ ఉపాధ్యక్షులును కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు విద్యాసాగర్ ఎన్నుకున్నారు. భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం పట్టణ కమిటీలో నూతన బాధ్యతలు అప్పగించిన పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ట్రెజరర్ ముకుందరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ మాట్లాడుతూ... కొత్తగూడెం పట్టణంలో ఉన్న సమస్యలపై నిరంతరం ప్రజా కోణంలో వారి సమస్యల పట్ల పోరాటాలు చేస్తామని కొత్తగూడెంలో పార్టీ బలోపేతాని కై అధిష్టానం పిలుపుమేరకు ప్రత్యేక శ్రద్ధతో పని చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రగిరి రమేష్ (కొత్తగూడెం పట్టణ జనరల్ సెక్రెటరీ), కళ్యాణ్ కర్ రాజశేఖర్ (కొత్తగూడెం పట్టణ జనరల్ సెక్రెటరీ), నిదానపల్లి అలివేలు ( పట్టణ ఉపాధ్యక్షులు) నియమితులయ్యారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆదిమూల రాములు, గొడుగు శ్రీధర్ యాదవ్, నోముల రమేష్, కనుకుంట్ల రాజమోళి, మూర్తి, పట్టణ మహిళా నాయకులు యామిని, అలివేలు, మైనార్టీ నాయకులు సలీం, చంటి కార్యకర్తలు పాల్గొన్నారు.



## రూ.9.05కోట్ల ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు.

**మధిర మే 21 ప్రభాతవార్త**



ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కింద నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు గాను రూ.9.05 కోట్ల ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేశారు. బోనకల్ మండలానికి రూ.1.83 కోట్లు, మధిర మండలానికి రూ 3.43 కోట్లు ఎర్రుపాలెం మండలానికి రూ 79 లక్షలు ముదిగొండ మండలానికి రూ 2 కోట్లు చింతకాని మండలానికి 1కోటి నిధులను మంజూరు చేశారు. మధిర మండలంలోని పలు గ్రామాలకు ఎస్టీ సబ్ ప్లాన్ కింద అభివృద్ధి పనులు నిర్వహించేనుగాను 3.43 కోట్లను మంజూరు కాగా. మధిర మండలంలోని మల్లవరం, వంగవీడు, మునగాల, ఆత్కూరు, రాయపట్నం, ఖమ్మంపాడు గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎస్టీ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు వినియోగించనున్నారు. ప్రస్తుతం మంజూరైన నిధులతో గ్రామాలలో అభివృద్ధిమరింత మెరుగుపడి ప్రజలకు రవాణా, పారిశుద్ధ్య సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో డిప్యూటీ సీఎం ..మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్ పేర్కొన్నారు

## మధిర సభ్యత్వ నమోదు ఇంచార్జిగా ..నామనాగేశ్వరరావు

**మధిర మే 21 ప్రభాతవార్త**



బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు డిజిటల్ ప్రక్రియలో భాగంగా మధిర నియోజకవర్గ సభ్యత్వ నమోదు కోసం ఇంచార్జ్ గా మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ను ఆ పార్టీ అధినేత కెసిఆర్ నియమించారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో ప్రత్యేక ఇన్చార్జిలు నియమించిన ఆయన ప్రత్యేకించి నదిర నియోజకవర్గంపై దృష్టి సారించి ఆ బాధ్యతలను నామాకు అప్పగించడం జరిగినట్లు తెలిసింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**మధిర మే 21 ప్రభాతవా ర్త**



రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి సిఫారసుతో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ద్వారా మంజూరైన రూ 60 వేల చెక్కును మహాదేవపురం గ్రామానికి చెందిన కలక జ్యోతి కి సీనియర్ కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనంద రావు గురువారం అందజేశారు. మధిరలోని రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కర్లపూడి అప్పారావు, నాయకులు ఆవుల గురుబ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్, బాధ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చికిత్స పొందుతు వృద్ధురాలు మృతి....

**చంద్రుగొండ ప్రభాతవార్త**

చంద్రుగొండ మండలం, బాలికుంట గ్రామంలో ఈనెల 17న రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో జరిగిన గొడవలో రాయల తిరుపతమ్మ, వయసు 60 సంవత్సరాలు, తీవ్ర అస్వస్థతకు గురై స్పృహ కోల్పోయింది. కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే 108 వాహనంలో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ లీబీలీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై రాయల నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. చికిత్స పొందుతున్న రాయల తిరుపతమ్మ గురువారం వరంగల్ లీబీలీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఆసుపత్రికి వెళ్లి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహింపజేసి, పోస్టుమార్టం పూర్తయిన తర్వాత మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. ఎస్సై శివరామకృష్ణ తెలిపారు

# కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ సర్క్యులర్స్‌ను వెంటనే విడుదల చేయాలి

**కొత్తగూడెం కార్పొరేషన్, మే 21 ప్రభాతవార్త:**



సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఏప్రిల్ 1 నుండి అమలు కావాల్సి న పెరిగిన డిఏ సర్క్యులర్ ను సింగరేణి యాజమాన్యం తక్షణమే విడుదల చేసి అమలు చేయాలని, ఈఎస్ఐ అమలుకు సంబంధించిన సర్క్యులర్ విడుదల చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లోని సివిల్ డిపార్ట్మెంట్ వద్ద కాంట్రాక్ట్ కార్మికుల తో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం వేలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన చిన్న చిన్న సమస్యలను పరిష్కరించకుండా నెలల తరబడి పెండింగ్ పెట్టడం సరికాదని విమర్శించారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న సర్క్యులర్స్ నువిడుదల చేయాలని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య గారి విజ్ఞప్తి మేరకు సీఅండ్ఎండి గారు అంగీకరించిన ఫిబ్రవరి 12వ తేదీకి సంబంధించిన నో వర్క్ నో పెనాల్టీ సర్క్యులర్ ను విడుదల చేయాలని కోరారు.ప్రస్తుతం తీవ్రమైన ఎండలు నేపధ్యములో కాంట్రాక్ట్ కార్మికులు రోడ్లమీద మండుటెండ లో పనులు చేసి అనారోగ్యం పాలు కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు,రాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచనలను పరిగణలోకి తీసుకోవాలని ఎండ లో రోడ్ల పైన పనులు చేయించవద్దని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే అనేకమంది అస్వస్థకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కంపెనీ సరఫరా చేస్తున్న ఓఆర్ఎస్ ప్యాకెట్లు గతంలో మాదిరిగా లేవని, నాణ్యత లోపించడం వల్ల కాంట్రాక్ట్ కార్మికులు వాటిని సక్రంగా వాడటం లేదని అన్నారు. యాజమాన్యం ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ నాయకులు ఎస్ భాస్కర్, సునీల్, సంపత్, గణేష్, మహేందర్, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి

**చుంచుపల్లి, మే 21 ప్రభాతవార్త:**

ఆధునిక భారత నిర్మాత, యువతకు స్ఫూర్తి ప్రదాత, మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... "దేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపించిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని, కంప్యూటర్, టెలికాం విప్లవానికి ఆద్యుడు ఆయనే. ఓటు హక్కును 18 సంవత్సరాలకు కల్పించి యువతకు రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పించిన మహనీయుడు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామ స్వరాజ్యానికి పునాదులు వేశారు. దేశ సమగ్రత, సమైక్యత కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన అమరజీవి ఆయన" అని కొనియాడారు. దేశ అభివృద్ధి కోసం, పేదల సంక్షేమం కోసం రాజీవ్ గాంధీ గారు కన్న కలలను సాకారం చేసేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి



చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధనకు అంకితభావంతో పని చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మైనారిటీ, యువజన, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దలు, జిల్లా సీనియర్ నాయకులు ఆళ్ల మురళి , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ లలిత కుమారి , కార్పొరేటర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

## వరి, మొక్కజొన్న పంటలను వెంటనే కొనుగోలు చేయాలి

**తహసీల్దార్ శ్రీనివాస్‌కు బిజెపి నాయకులు వినతిపత్రం**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 21:**

రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలను ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేసి రైతులకు న్యాయమైన మద్దతు ధర కల్పించాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేంద్రాల్లో కొనుగోళ్ల ఆలస్యం కారణంగా రైతులు ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా



చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అన్నవరపు సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామారావు, మండల ఉపాధ్యక్షుడు కృష్ణంశెట్టి గోపాలరావు , గిరిజన మోర్చా అధ్యక్షుడు భూక్యా రవి కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ మండల వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక

**15మందితో నూతన కమిటీ ఏర్పాటు**

**గుండాల మే 21 ప్రభాతవార్త :**





తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులుగా ఊకే వెంకటేశ్వర్లు,తోలెం గోపి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ గురువారం ప్రకటించారు. 15మందితో కూడిన నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి తోలెం గోపి మాట్లాడుతూ మండలంలో వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్న ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. మండలంలో ఉపాధి కార్మికులు, పోడు సాగుదారుల, నిరుపేదల హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేస్తామని అందరికీ అండగా తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘమని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల ప్రజల సమస్యల పై ఎల్లవేళలా సంఘం పోరాడుతుందని అన్నారు.

## ఎండ వేడిమికి అల్లాడుతున్న ప్రజలు

**నిర్మానుష్యంగా మారిన రహదారులు**

**రెండు రోజులుగా 45 డిగ్రీల పైన ఉష్ణోగ్రతలు**

**కారేపల్లి, మే 21ప్రభాతవార్త**

గత రెండు రోజులుగా ఎండ వేడిమి అధికం కావడంతో పాటు ఉక్క పోత తో ప్రజలు అల్లాడుతున్నారు దీంతో కారేపల్లి ప్రధాన గ్రామపంచాయతీలలో రహదారి మార్గాలు నిర్మానుషంగా మారాయి.ఉదయం నుంచి భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఎండల తీవ్రత రికార్డు స్థాయికి చేరుకుంటోంది. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఇప్పటికే అధికారులు హెచ్చరించారు. ఇవాళ ఉదయం 8 గంటల నుంచి ఓ రేంజ్లో ఎండలు కావడంతో బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు.సింగరేణి మండలంలోని పలు ప్రాంతాలలో గతవారం రోజులుగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పెరగడంతో జనం ఎండ వేడిమికి అల్లాడుతున్నారు ఉదయం నుండే భానుడి ప్రతాపం చూపడంతో వృద్ధులు, పిల్లలు వేసవి తీవ్రత, వడగాల్పులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు పగటి ఉష్ణోగ్రతలు 45డిగ్రీలపైన నమోదు కావటంతో కారేపల్లిలో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా ఉన్నాయి.. ఇతర గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చే శీతలపానియాల వద్ద గుమిగూడుతున్నారు. ఎండలు మండే కొద్ది విద్యుత్ వినియోగం అధిక కావటంతో అనేక గ్రామాలలో ప్రజలు ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వినియోగం మరింత పెరగడంతో ఎండ వేడిమికి ట్రాన్స్ ఫార్మర్లు పేలుతున్నాయి తరచుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో ఉక్కపోతతోనానా ఇబ్బందులు పడుతున్నారు. వేసవి తాపానికి తట్టుకునే క్రమంలో ప్రజలకు మండల వైద్యాధికారి సురేష్ పలు సూచనలు చేస్తూ రోజు తాగే నీటికన్నా అదనంగా రెండు లీటర్ల నీరు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

## రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు

**చండ్రుగొండ ప్రభాతవార్త**



భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పునస్కరించుకొని గురువారం చండ్రుగొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లమోతు వెంకటరమణ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశం కోసం దేశ ప్రజలకోసం ఆయన చేసిన సంస్కరణలు, అభివృద్ధిని, గుర్తు చేసుకున్నారు. ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన రాజీవ్ గాంధిని, భారతదేశ ముద్దుబిడ్డగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విగ్రహాలకు కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి , ద్రోనెల్లి చలపతిరావు, తిప్పనపల్లి సర్పంచ్ ధరావత్ రామారావు, బన్నె నాగరాజు, వార్డు సభ్యులు ఇమ్రాన్, ఎన్ఎస్.యుఐ మండల అధ్యక్షుడు వసీం పాషా, ఎండి షబ్బీర్, చాపలమడుగు రాములు, రెడ్డిపోగు సురేష్, నిమ్మగడ్డ శ్రీనివాస్, మల్లం కృష్ణయ్య, జాకీర్, కడియాల పుల్లయ్య, కుక్కముడి లక్ష్మీ నారాయణ, బడుగు వెంకటేశ్వర్లు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## టియుసిఐ గోడపత్రికలు ఆవిష్కరణ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 21:**



భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న రాష్ట్ర లేబర్ కార్యాలయం ముందు నిర్వహించ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా ఉపాధ్యక్షుడు ఏదులాపురం గోపాలరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం గోడ పత్రికలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు 9 వేలు పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. ప్రమాద ఇతర పథకాల అమలులో ప్రైవేట్ ఏజెన్సీల రెన్యువల్ పద్ధతిని తక్షణమే నిలిపివేయాలని, ప్రైవేట్ సంస్థలతో నిర్వహించే ఆరోగ్య పరీక్షలను రద్దు చేసి కార్మికులందరికీ ఈఎస్ఐ ఆసుపత్రి సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ, తీవ్రమైన వేసవి ఎండల దృష్ట్యా లేబర్ అడ్డాలలో కార్మికులకు నీడ కోసం షెల్టర్లు, సురక్షితమైన మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధనకై రాష్ట్ర లేబర్ కార్యాలయం ముందు జరిగే ప్రదర్శన, ధర్నా కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏదులాపురం రాజు, పోరండ్ల కనకమ్మ, రాజమ్మ, నాగరత్నమ్మ, లలిత, భవాని, ప్రసాద్, నర్సమ్మ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పేరుతో బిఆర్ఎస్ గద్దె కూల్చివేత

**బలుగురి తిరుపతిరావు మండిపాటు**



**మొగుళ్లపల్లి, మే 21, ప్రభాత వార్త:**అభివృద్ధి పనుల పేరుతో రంగాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా గద్దెను కుట్రపూరితంగా కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బలుగురి తిరుపతిరావు అన్నారు. గురువారంగ్రామంలో పైపులైన్ పనుల నెపంతో స్థానిక సర్పంచ్ భర్త ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. గ్రామ బస్టాండ్ వద్ద వివిధ రాజకీయ పార్టీల జెండా గద్దెలు వరుస క్రమంలో పక్కపక్కనే ఉన్నాయని, అయితే కావాలనే కేవలం బిఆర్ఎస్ పార్టీ గద్దెను మాత్రమే జేసీబీతో కూల్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జె.యన్.టి.యు కే మణిహారం ప్రియదర్శిని

**జేఎన్టీయూహెచ్ విడుదల చేసిన పరీక్షా ఫలితాలలో ప్రతిభ కనబర్చిన ప్రియదర్శిని విద్యార్థినులు**




**ఖమ్మం విద్యా విభాగం మే 21, ప్రభాత వార్త:**

జేఎన్టీయూహెచ్ విడుదల చేసిన పరీక్షా ఫలితాలలో ప్రియదర్శిని విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. సందర్భంగా జరిగిన అభినందన సభలో ప్రియదర్శిని విద్యార్థినులను ఛైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు,ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్,అకడమిక్ డైరక్టర్ అట్లూరి.వెంకటరమణ ప్రశంసించారు. జేఎన్టీయూహెచ్ విడుదల చేసిన నాలుగవ సంవత్సర రెండవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో 90 శాతం పైగా విద్యార్థులు బి.టెక్ డిగ్రీలు పొందారు. ఏ.ఐ.డి విభాగానికి చెందిన ఆర్.రితిక 9.11,యం.శరణ్య 8.83, కె.సౌగంధిక 8.7 జి.పి.ఏ సాధించారు సి ఎస్ ఎం విభాగానికి చెందిన కె.రీతిక 8.4, యం..కౌశర్ 8.4.యస్.డి.రూప 8.4జిపిఎ; సాధించారుసి.యస్.ఇ విభాగానికి చెందిన యం.జ్యోత్స్న 8.80,కె.మేఘన 8.7 ,యం.మనీష 8.6 జీపీఏ; సాధించారు.ఇ.సి.ఇ విభాగానికి చెందిన విద్యార్థినులు బి.సింధూజ 8.31,యం.సింధు 7.9, కె.మోనిక 7.7 జీపీఏ; లను సాధించారు. జె.యన్.టి.యు పరిధిలో 90శాతం బి.టెక్ డిగ్రీలు సాధించి గొప్ప ఫలితాలను అందించిన విద్యార్థులను ఛైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకొని పని చేస్తున్న సంస్థలకు ఉపయోగపడుతూ ఉన్న అనేక అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ,నిరంతరం నేర్చుకుంటూ ప్రగతి బాట వైపు ప్రయాణిస్తూ తల్లిదండ్రులకు, సంస్థకు, మాతృభూమికి మంచి పేరు తేవాలని చెప్పారు. . కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ విద్య విషయానికొస్తే విద్యార్థులు వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడంలో అధ్యాపకులు నిరంతరం విద్యార్థులకు కావలసిన వివిధ అంశాలపై అవగాహన కల్పించడంతో చాలామంది విశ్వవిద్యాలయ పరీక్షలలో అత్యున్నత ర్యాంకులు సాధించారని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాధిపతులు డి.రమేష్, డా.యం.వి.ఆర్,ఐ. నరసింహారావు, ఐ.అనిత ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు




## చింతకుంట కు తీరిన చింత

**గ్రామస్థుల దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే పాయం**

**అశ్వాపురం, ప్రభాతవార్త మే 21;**



మండలం లోని మల్లెలమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో గల చింతకుంట గ్రామంలో గత 15 ఏళ్లుగా సుమారు 60 కుటుంబాలు నివాసం ఉంటుండగా నేటికీ కరెంటు సదుపాయం గానీ, త్రాగునీటి సదుపాయం గానీ లేకుండా చాలా అవస్థలు పడుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చింతకుంట పై ప్రత్యేకమైన చొరవ తీసుకొని కరెంటు లైన్ మంజూరు చేయించారు.ఫారెస్ట్ అనుమతులు రాగానే కరెంట్ లైన్ వేయటానికి అధికారులు సిద్ధంగా ఉన్నారు. 60 కుటుంబాలకు త్రాగునీటి అవసరాలకు గతంలో పాయం వెంకటేశ్వర్లు హాయాంలో వేసిన బోరు మినహా ఏ విధమైన ప్రత్యామ్నాయ సౌకర్యాలు లేకపోవడంతో వేసవిలో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.వారి సమస్యలను స్థానిక సర్పంచ్ మచ్చా నరసింహరావు, కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న పాయం ప్రత్యేక నిధులు మంజూరు చేసి అధికారులతో మాట్లాడి బోరు వేయించి చింతకుంట వాసుల త్రాగునీటి చింత తీర్చారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ పాయం వెంకటేశ్వర్లు కు,స్థానిక సర్పంచ్ మచ్చా నరసింహరావు కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఒరుగంటి బిక్ష్మయ్య, సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, ఊస అనిల్,ఒరుగంటి రమేష్ బాబు,బూరెడ్డి వెంకటరెడ్డి, తూము వీరరాఘవులు, బేతం రామకృష్ణ, బచ్చు వెంకటరమణ, కొండాబత్తుల ఉపేందర్, బరాజు సంపత్, పద్దం రాజు, పద్దం నరసింహ రావు, తెల్లం నాగరాజు, కుంజా భాస్కర్, కొమరం శ్రీను, చెంచల రాము, గుర్రం చెన్నయ్య ,సామకూరి వెంకన్న,తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరా నగర్ మసీదులో ఇస్లామిక్ సమ్మర్ క్యాంప్ ముగింపు

**ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుల అందజేత**

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,మే, 21:**




గడిచిన నెల రోజులపాటు నగరంలోని ఇందిరానగర్ (ఏక్ మినార్) మసీదులో నిర్వహించిన ఇస్లాం వేసవి ప్రత్యేక శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. ఇందులో విద్యార్థులకు వజూ, నమాజ్ పద్ధతులను ఆచరణాత్మకంగా నేర్పి, అందులో చదివే సూరాలను కంఠస్థం చేయించారు. ఈ సందర్భంగా మసీదు ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో వేసవి శిబిరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. మొదటి బహుమతి దక్కించుకున్న ఎస్కె. అర్హన్ కు సైకిల్ అందజేయగా, రెండో బహుమతి ఎస్కె. అర్ఫాన్ కు రూ. 2 వేలు నగదు, మూడు, నాలుగు బహుమతుల కింద సాద్ అమీన్, ఆఖిబ్ లకు రూ. 1000ల నగదు అందజేశారు. వేసవి శిబిరం లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మసీదు కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏక్ మినార్ మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్ అలీ, ఉపాధ్యక్షుడు యాఖుబ్ పాష, కార్యదర్శి గౌసుద్దీన్, ఇమామ్ ఖతీబ్ హాఫిజ్ మహ్మద్ అమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో బీఆర్ఎస్‌కు కొత్త ఊపు..





**రావులపల్లి ఎంట్రీతో సమీకరణాల మార్పు!**

**కేసీఆర్ వ్యూహాత్మక నిర్ణయమా..?**

**ఏజెన్సీ రాజకీయాల్లో కొత్త అధ్యాయమా..?**

**భద్రాచలం, ప్రభాతవార్త మే 21:**

భద్రాచలం రాజకీయాల్లో బీఆర్ఎస్ అధిష్ఠానం తీసుకున్న తాజా నిర్ణయం ఇప్పుడు జిల్లా రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. క్లిష్ట పరిస్థితుల్లో కేడర్‌ను కాపాడుతూ పార్టీకి మళ్లీ ఊపిరి పోసిన సీనియర్ నేత రావులపల్లి రాంప్రసాద్‌ను భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించడం వెనుక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టమైన రాజకీయ వ్యూహం అమలు చేశారనే చర్చ సాగుతోంది.

ఎమ్మెల్యే పార్టీ మారిన తర్వాత పూర్తిగా డీలా పడిన పార్టీ శ్రేణుల్లో మళ్లీ జోష్ నింపే ప్రయత్నంగా ఈ నిర్ణయాన్ని రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో బలమైన పట్టు, ఉద్యమ రాజకీయాలపై అనుభవం, ప్రత్యర్థులకూ గౌరవం కలిగిన వ్యక్తిత్వం రాంప్రసాద్‌కు ఉండటం బీఆర్ఎస్‌కు కలిసొచ్చే అంశంగా కనిపిస్తోంది.

### రావులపల్లి ఎంపిక వెనుక 8 కీలక రాజకీయ కోణాలు

### ఏజెన్సీలో బలమైన గ్రౌండ్ కనెక్ట్

దుమ్ముగూడెం నుంచి వాజేడు వరకు గిరిజన గ్రామాల్లో రావులపల్లికి వ్యక్తిగత గుర్తింపు ఉంది. భూ పోరాటాలు, పోడు భూముల సమస్యలపై దీర్ఘకాల పోరాటం ఆయనకు ప్రజల్లో విశ్వసనీయత తెచ్చింది. ఇదే అంశాన్ని బీఆర్ఎస్ క్యాష్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది.

### ఎమ్మెల్యే పార్టీ మార్పుతో ఏర్పడిన ఖాళీ భర్తీ

తెల్లం వెంకట్రావు పార్టీ మారిన తర్వాత బీఆర్ఎస్ కేడర్ పూర్తిగా గందరగోళంలో పడింది. ఈ పరిస్థితుల్లో పార్టీని విడిచి వెళ్లకుండా కేడర్‌ను కట్టిపడేసిన నాయకుడిగా రాంప్రసాద్ ఎదిగారు. అందుకే అధిష్టానం ఆయనపై నమ్మకం పెట్టుకున్నట్లు సమాచారం.

### కమ్యూనిస్టు పక్ష ఉద్యమాల అనుభవం

సీపీఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ వంటి సంస్థల్లో పని చేసిన అనుభవం రాంప్రసాద్‌కు ఉంది. ఉద్యమ రాజకీయాల్లో పట్టు ఉన్న నేత కావడంతో గ్రామస్థాయిలో సమస్యలపై దూకుడుగా స్పందించే నేతగా గుర్తింపు పొందారు.

### గిరిజన ఓటు బ్యాంకుపై ఫోకస్

భద్రాచలం రాజకీయాల్లో గిరిజన ఓటు బ్యాంకు తో కీలకంగా గెలిచిన ఎమ్మెల్యే పార్టీ మారడంతో అత్యంత కీలకమైన గిరిజన ఓటు బ్యాంకు బీఆర్ఎస్ వైపు తిప్పుకోవడమే రాజకీయ ఎత్తుగడగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పుడు గిరిజనులకు అండగా నిలిచిన నాయకుడిని ముందుకు తెచ్చి ఆ వర్గాలను మళ్లీ ఆకర్షించాలన్న వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది.

### కేడర్‌లో కొత్త ఉత్సాహం

ఇన్‌చార్జ్ ప్రకటన వెలువడిన వెంటనే పార్టీ శ్రేణుల్లో సంబురాలు కనిపించాయి. సోషల్ మీడియాలో కూడా రాంప్రసాద్‌కు మద్దతుగా పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. "రావులపల్లి ఉంటే పోరాటం ఉంటుంది" అన్న నినాదం మళ్లీ వినిపిస్తోంది.

### కాంగ్రెస్, బీజేపీకి చెక్ పెట్టే ప్రయత్నం

ఏజెన్సీలో కాంగ్రెస్‌తో పాటు బీజేపీ కూడా బలపడే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో స్థానిక స్థాయిలో ప్రభావం ఉన్న నాయకుడిని ముందుకు తేవడం ద్వారా ప్రతిపక్షాలకు బీఆర్ఎస్ చెక్ పెట్టాలనుకుంటోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### కేసీఆర్‌కు విధేయుడిగా గుర్తింపు

కష్టకాలంలో పార్టీని వీడని నేతలకు ప్రాధాన్యం ఇస్తానన్న సంకేతాన్ని కేసీఆర్ ఈ నియామకం ద్వారా ఇచ్చారనే చర్చ సాగుతోంది. "పార్టీ కోసం నిలబడితే గుర్తింపు ఖాయం" అనే సందేశం కేడర్‌కు వెళ్లిందని అంటున్నారు.

### భవిష్యత్ ఎన్నికల దిశగా వ్యూహాత్మక అడుగు

రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటినుంచే నియోజకవర్గ స్థాయిలో బలమైన నాయకత్వాన్ని సిద్ధం చేయాలన్న ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భద్రాచలంలో మళ్లీ పార్టీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా రాంప్రసాద్‌కు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### మళ్లీ కేసీఆరే సీఎం కావాలి".. రావులపల్లి

ఇన్‌చార్జ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ."భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేస్తాం. రానున్న ఎన్నికల్లో పార్టీ జెండా ఎగరడమే లక్ష్యం. మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలన్నదే మా సంకల్పం" అని స్పష్టం చేశారు.

### భద్రాచలం రాజకీయాల్లో కొత్త ఫైట్‌కు రంగం సిద్ధం

రావులపల్లి రాంప్రసాద్ నియామకంతో భద్రాచలం రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారనున్నాయి. ఉద్యమ రాజకీయాల నుంచి వచ్చిన నాయకుడు ఇప్పుడు గులాబీ జెండాను భుజాన వేసుకుని ముందుకు రావడంతో ఏజెన్సీ రాజకీయ సమీకరణాలు వేగంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక రాబోయే రోజుల్లో రాంప్రసాద్ వ్యూహాలు, కేడర్ మొబిలైజేషన్, ప్రత్యర్థుల ప్రతిస్పందన భద్రాచలం రాజకీయాల్లో కీలకంగా మారనున్నాయి.




## మణుగూరులో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

మణుగూరు, ప్రభాతవార్త, మే 21:



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి, సాంకేతిక రంగ ప్రగతి, యువతకు అవకాశాల కల్పనలో రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం

మణుగూరు, ప్రభాతవార్త, మే 21:



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం మణుగూరు మండల అశోక్ నగర్ గ్రామంలోఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకున్న నూతన గృహంలో లబ్ధిదారురాలు సాని కొమ్ము శ్రేయ గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధిలో రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

### కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రామనాథం

పినపాక,ప్రభాతవార్త,మే 21

దేశ సేవలో ప్రాణత్యాగం చేసిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘన నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రామనాథం,పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో సమాచార సాంకేతిక రంగానికి పునాది వేసిన మహానేత రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు.గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం,విద్యా రంగ ప్రగతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి బోడ రమేష్,ఇ బయ్యారం సర్పంచ్ వాగబోయిన చందర్రావు, ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వతంత్ర రెడ్డి, ఉడుముల లక్ష్మి ్మరెడ్డి, ముక్కు వెంకటరెడ్డి, మార్త మనోజ్, షేక్ మీరా సాహెబ్,గట్ల బాలిరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.



## ప్రజానీకాన్ని ఇబ్బందులు పెట్టే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి

### పశువుల అక్రమ రవాణా పై ప్రత్యేకంగా నిఘా పెట్టాలి

### మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

మణుగూరు, ప్రభాతవార్త, మే 21

ప్రజానీకాన్ని ఇబ్బందులు పెట్టే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని, పశువుల అక్రమ రవాణా పై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. ఆయన గురువారం మణుగూరులో సబ్ డివిజన్ పోలీస్ శాఖ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధంగా దృష్టి సారించాలని అన్నారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా,మట్కా,క్రికెట్ బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. .సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి ప్రదేశంలో సీసీ



కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చేసి నేరాల నియంత్రణకు పాటుపడాలని అన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిత్యం వాహన తనిఖీలు చేపడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. తొలుత మణుగూరు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండింగ్ లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు నాగబాబు, అశోక్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్సైలు సురేష్ , పి.వి.ఎన్ రావు, నగేష్, రాజేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకులు భవాని శంకర్ సతివియోగం

### పరామర్శించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

పినపాక,ప్రభాతవార్త,మే 21.



మంత్రి తుమ్మల వీరాభిమాని,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్, ప్రముఖ సీనియర్ రాజకీయవేత్త కోలేటి భవాని శంకర్ సతీమణి విజయమ్మ అనారోగ్య కారణాలతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భవాని శంకర్ కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్య కారణాలను అడిగి వివరాలు తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు.విజయమ్మ మృతిపట్ల స్థానిక ప్రజాప్రతినిధులు,పలువురు రాజకీయ నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.భవాని కుటుంబ సభ్యులకు పలువురు సానుభూతి తెలియజేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గొడిశాల రామనాథం, కార్యదర్శి బోడ రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడుముల లక్ష్మి ్మరెడ్డి,అచ్చ నవీన్, స్వతంత్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

అశ్వాపురం,ప్రభాతవార్త,మే 21;అ

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకుడు దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మొండికుంట లో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశప్రజలు మరువలేని విషయాలని, రాజీవ్ హయాం లో దేశం సాంకేతికంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ గారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్ష ్మయ్య,సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఊస అనిల్,ఓరుగంటి రమేష్ బాబు,బూరెడ్డి వెంకటరెడ్డి సర్పంచ్ లు మచ్చా నరసింహా రావు,కుంజా జాను,ఎట్టి నరేష్,ఉపసర్పంచ్ హర్షా నాయక్, తూము వీరరాఘవులు,బేతం రామకృష్ణ,గొల్లపల్లి నరేష్,బచ్చు వెంకటరమణ,కొండాబత్తుల ఉపేందర్,కందాల వెంకటరెడ్డి, రామిడి సాంబారెడ్డి, కందిమల్ల రామిరెడ్డి, కుందూరు శ్రీనివాసరెడ్డి,రనబోతుల రామిరెడ్డి, పాములు,బరాజు సంపత్, పద్దం రాజు, పద్దం నరసింహా రావు, తెల్లం నాగరాజు, చెంచల రాము,కుంజా భాస్కర్,గొడుగు వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## భానుడి భగ భగ

### అప్రకటిత ఎమర్జెన్సీ విధించుకున్న ప్రజలు.

అశ్వాపురం,ప్రభాతవార్త, మే 21;

భానుడు ప్రచండ రూపం దాల్చటంతో మండలంలో వాతావరణం నిప్పుల కొలిమిలా మారిపోయి దంచుతున్న ఎండలకు జన జీవనం ఎక్కడికక్కడ స్తంభించిపోయింది..మండల వ్యాప్తంగా ప్రజలు స్వచ్ఛందంగా అప్రకటిత లాక్ డౌన్ విందించుకున్నారు.ప్రజలు ఇళ్లలోంచి బయటకు వెళ్లక పోవటంతో రహదారులన్నీ జన సంచారం లేక నిర్మాణ్యుష్యంగా,బోసి పోయినవి.వడగాలుల తీవ్రతకు ప్రజలు,ముఖ్యంగా వృద్ధులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.అశ్వాపురం మండలంలో పగటి ఉష్ణోగ్రత ఒక్కసారిగా పెరిగి పోవటంతో దానికి తోడు వడగాలులు తోడవడంతో ప్రజలు ఇళ్లలోంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు.ఉదయం 8 గంటల నుండే భానుడు ప్రతాపం చూపటంతో ఉపాధి హామీ పనులకు వెళ్ళే కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణం చేసే ప్రయాణికులు చెట్ల నీడనే తమ తావులుగా ఏర్పాటు చేసుకున్నారు.కొన్ని కిలోమీటర్లు మాత్రమే ప్రయాణం సాగించి మాడు మండిపోతుండటంతో ప్రయాణం సాగించలేక ఎక్కడికక్కడ చెట్ల నీడన సేద తీరుతూ ప్రయాణాలను సాగిస్తున్నారు.ధాన్యం కొనుగోలు మందకొడిగా నడుస్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో ప్రజలు తమ ఇంట్లో జరిగే శుభకార్యాలను ఎక్కువగా వేసవి కాలంలో నిర్వహించుకుంటారు.గ్రామీణ వాతావరణం కావటంతో సంవత్సరం లో వేసవికాలం మినహాయించి మిగిలిన రోజుల్లో రైతువారి పనులు ఉండటంతో వేసవి కాలం మాత్రమే అనుకూలంగా ఉండటంతో బంధువులందరిని ఆహ్వానించి ఈ రోజుల్లో తమ ఇళ్లలో శుభకార్యాలను జరుపుకుంటారు.కానీ ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో పెరిగిన ఉష్ణోగ్రతకు ప్రజలు ఇబ్బందులు పడలేక తమ శుభకార్యాలను కూడా వాయిదా వేసుకుంటున్నారు. ముఖ్యంగా రైతులు, వృద్ధులు,ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అధికారులు ఇచ్చినట ఎవంటి సూచనలు పాటిస్తూ అత్యవసరమైతే తప్ప ఇళ్లలోంచి బయటకు రావట్లేదు.ఉదయం 8 గంటల నుండే ఉష్ణోగ్రత పెరిగిపోవటంతో ప్రజలు ఎండ పెరగకముందే త్వరగా పనులు ముగించుకొని సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత కానీ బయట కు రావట్లేదు.



అధికారుల సూచనలు,జాగ్రత్తలు పాటించాలిఎంపిడిఓ ముత్యాల రావు

పెరుగు తున్న ఉష్ణోగ్రత లకు ప్రజలు అధికారులు ఇచ్చే సూచనలు,జాగ్రత్తలు పాటించాలని అశ్వాపురం ఎంపిడిఓ ముత్యాలరావు అన్నారు. తాము కూడా ఉపాధి హామీ పనుల వద్ద,ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్ లను,త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నామని, ఎవరికైనా వడ దెబ్బ వంటి సూచనలు కనిపిస్తే తక్షణమే వైద్యులను సంప్రదించాలని కోరారు.

# ఇల్లందు నియోజకవర్గ ముఖచిత్రం అభివృద్ధి పనుల జోరు

**రూ. 1.81 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ తెలంగాణ.. గ్రామాల్లో పట్టణాలకు దీటుగా వసతులు హామీలన్నింటినీ నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం ప్రతిపక్షాల విమర్శలను నమ్మే స్థితిలో ప్రజలు లేరు**

ఇల్లందు, మే 21, ప్రభాతవార్త:



రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నేడు దేశంలోనే అభివృద్ధికి తెలంగాణ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. గురువారం ఇల్లందు మండల పరిధిలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించి, కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, రూ. 1.81 కోట్ల నిధులతో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలో జరిగిన వేర్వేరు



కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల రూపురేఖలను మార్చడమే ధ్యేయంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇల్లందు మండలంలో రూ. 1 కోటి 81 లక్షల వ్యయంతో చేపట్టిన పలు పనులను ఆయన ప్రజలకు అంకితం చేశారు. రాగబోయినగూడెం పంచాయతీ రూ. 35 లక్షల వ్యయంతో నిర్మించనున్న 'స్త్రీ శక్తి భవన్' నిర్మాణానికి శంకుస్థాపన. సుదిమళ్ళరూ. 1 కోటి అంచనా వ్యయంతో నిర్మించనున్న గ్రావెల్ రోడ్డు పనుల ప్రారంభం. ఒడ్డుగూడెం పంచాయతీ రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టే సిసి రోడ్డు పనులకు శ్రీకారం. మామిడిగుండాల పంచాయతీ మెడిగుంట గ్రామం రూ. 20 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవం. సువర్ణపురం గ్రామంలో రూ. 6 లక్షల వ్యయంతో చేపట్టే రోడ్డు పనులకు శంకుస్థాపన. "పట్టణాలకు దీటుగా నేడు గ్రామాలను కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలతో కొలువుతీరిన మన ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రజారంజక పాలనను అందిస్తోంది." తెలిపారు.

## ఇల్లందు మోడల్ మార్కెట్‌లో వ్యాపారులందరికీ గదుల కేటాయింపు

**రూపురేఖలు మారిన మున్సిపల్ మార్కెట్.. గోబీ సెంటర్ వ్యాపారులకూ ఇక్కడే చోటు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి.. స్నేహపూర్వకంగా వ్యాపారాలు సాగించాలి ఎమ్మెల్యే కోరం కనక య్య**

ఇల్లందుఅర్బన్, మే 21, ప్రభాతవార్త:



పట్టణంలోని నూతన మున్సిపల్ మోడల్ మార్కెట్‌లో వ్యాపారులందరికీ గదుల కేటాయింపు పూర్తి చేసినట్లు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

గురువారం స్థానిక రాజస్థానీ సేవా ట్రస్ట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన చిరు వ్యాపారులకు నూతన మార్కెట్ గదుల తాళాలను అధికారికంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వ్యాపారులంతా పరస్పరం సహకరించుకుంటూ స్నేహపూర్వక వాతావరణంలో వ్యాపారాలు సాగించాలని సూచించారు. మోడల్ మార్కెట్‌కు వచ్చే వినియోగదారులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. మార్కెట్ ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత వ్యాపారులదేనని పేర్కొన్నారు. ప్రస్తుతం గోబీ సెంటర్ వద్ద వ్యాపారాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారులను కూడా నూతన మోడల్ మార్కెట్‌లోకి తరలించి, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని అధికారులను కోరారు. మార్కెట్‌కు వచ్చే వినియోగదారుల వాహనాల పార్కింగ్ సమస్య తలెత్తకుండా పాత మార్కెట్ స్థలాన్ని పార్కింగ్ జోన్‌గా వినియోగించుకోవాలని సూచించారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఆధునిక మోడల్ మార్కెట్ నిర్మాణానికి బీజం పడిందని, ఇప్పుడు ఆ మార్కెట్ పూర్తయి వ్యాపారులకు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, కోఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి పాల్గొన్నారు. వీరితో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భోళ్ల సూర్యం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండల రాము, మున్సిపల్ సిబ్బంది, స్థానిక వ్యాపారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# పినపాక ఇన్చార్జిగా దిండిగాల రాజేందర్

ఇల్లందు అర్బన్, మే 21,: ప్రభాతవార్త;

బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత , తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టనున్న డిజిటల్ సభ్యత్వ నమోదు కోసం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 119 శాసనసభ నియోజకవర్గాలకు ఇంచార్జిలను నియమించడం జరిగినది . ఇందులో భాగముగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పినపాక శాసనసభ నియోజవర్గమునకు బీ ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు , ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు దిండిగాల రాజేందర్ ను నియమించడం జరిగినది .త్వరలో ప్రారంభం కానున్న పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియకు ముందు హైదరాబాద్ లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణా భవన్ లో ఇప్పటికే తెలంగాణా రాష్ట్రం లోని ఉమ్మడి జిల్లాలకు నియమింపబడిన జిల్లా ఇంచార్జిలతో కలిపి డిజిటల్ నమోదు ప్రక్రియ శిక్షనా కార్యక్రమంలో పాల్గొని , వారికి కేటాయించిన నియోజవర్గాలలో సభ్యత్వ నమోదు ప్రక్రియలో పాల్గొనాలాసి ఉంటుంది .ఈ సందర్భములో తనను పినపాక నియోజకవర్గమునకు సభ్యత్వ నమోదు కార్యక్ర మంనకు ఇంచార్జి గా నియమించిన అధినేత , తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు , బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ మంత్రివర్యులు . పువ్వాడ అజయ్ కుమార్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ అధ్యక్షులు . రేగా కాంతారావు కు హృదయపూర్వకముగా కృతజ్ఞతలు తెలియచేయడం జరిగినది .



## ఏరియా జి.యం ఆఫీసులో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ నిర్వహణ

ఇల్లందు అర్బన్, మే 21, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు ఈ నెల 18 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఓ.సి లల, డిపార్ట్మెంట్ లలో కంపెనీ యొక్క స్థితి గతులను గురించి, ప్రస్తుత సంవత్సర ఉత్పత్తి లక్ష్యాలు, ఉత్పాదకత, పరికరాల వినియోగం, ఖర్చు, ఏరియాలో మరియు కంపెనీలో ఉత్పత్తి స్థితి మొదలైన అంశాలపై ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకొనుటకు జీఎం కార్యలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ వి.కృష్ణయ్య గారు ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సమావేశములో 202627 సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత మరియు బొగ్గు రవాణా, కంపెనీ లక్ష్యాలు, భూగర్భగనుల యంత్రముల వినియోగం, ఉపరితల గనుల భారీ యంత్రముల వినియోగం, సింగరేణి సంస్థ లో అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు మరియు ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మనమేం చేయాలి? తదితర అంశాలపైన మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఉద్యోగుల నుండి వారి అభిప్రాయాలు, సూచనలు సలహాలు తీసుకోవడం జరిగింది. ఓ.సి.లలో పని చేస్తున్న ఉద్యోగుల సంక్షేమము, కంపనీ ఇతర కార్యక్రమాలు తదితర విషయాలను చూడవలసిన భాద్యత జీఎం కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులపై ఉంటుందని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ కృష్ణయ్య గారు అన్నారు. విధులకు సమయాభావం లేకుండా హాజరై సంస్థ పురోభివృద్ది లో పాటుపడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి.యం. రామస్వామి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.ఆర్.భాను ప్రసాద్ రావు, డిజియం ఐ ఈ డి ప్రభాకర్ రావు, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డీజీఎం (సివిల్) రవి కుమార్, డీజీఎం (యఫ్ ఎ) నాగలక్ష్మి, రాంమూర్తి, దిలీప్ కుమార్, యాన్.సతీష్ కుమార్, శ్యాం ప్రసాద్, సుధాకర్, శివ వీర కుమార్, జగదీశ్, చైతన్య గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్యసంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు

## టేకులపల్లి ఎంఈఓపై కలెక్టర్ కు పిర్యాదు

**సెన్సెస్ 2027 విధుల కేటాయింపులో జరిగిన అవినీతి అవకతవకల పె నిగు తేల్చాలని – టీఎస్ యుటిఎఫ్ డిమాండ్..**

.టేకులపల్లి మే 21 ప్రభాతవార్త:



టేకులపల్లి మండల విద్యాశాఖాధికారి ఎ. జగన్ సెన్సెస్2027 విధుల కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించకుండా ఇష్టానుసారంగా డ్యూటీలు కేటాయించారని టీఎస్ యూటీఎఫ్ భద్రాద్రి జిల్లా కమిటీ ఆరోపించింది. సీనియారిటీ జాబితా ఇవ్వకుండా 1997, 1998, 2000 డీఎస్సీ సీనియర్ ఉపాధ్యాయులను పక్కనపెట్టి జూనియర్లకు సూపర్వైజర్ బాధ్యతలు అప్పగించారని పేర్కొంది. 2024 ప్రమోషన్ పొందిన వారికి సూపర్వైజర్ డ్యూటీలు ఇవ్వడం, ఇటీవలే సస్పెన్షన్ గురై మండలం లో ఒక పాఠశాలనందు జాయిన్ అయిన ఉపాధ్యాయుడికి సూపర్వైజర్ డ్యూటీ కేటాయించడం అనుమానాలకు తావిస్తోందన్నారు. మండలంలోని కొన్ని పాఠశాలల నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులకు జనగణన విధులు కేటాయించడంతో పాఠశాలల నిర్వహణపై తీవ్ర ప్రభావం పడుతోందని తెలిపారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో 10వ తరగతి పరీక్షలు ఉండటంతో విద్యార్థుల ఫలితాలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కో పాఠశాల నుండి ఒక్కరికి విధులు ఇచ్చి ఉంటే నిర్వహణలో ఇబ్బందులు ఉండేవి కావని పేర్కొన్నారు. కొంతమంది ఎన్యూమరేటర్లకు 2 నుంచి 3 బ్లాకులు, అవి కూడా వేర్వేరు గ్రామపంచాయతీల్లో కేటాయించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. జనగణన సర్వే ప్రారంభమైన పది రోజుల తర్వాత కూడా బ్లాక్ రూట్ మ్యాప్ మారిందంటూ తాహసీల్దార్ కార్యాలయం నుంచి ఫోన్లు చేసి అదనపు ఇండ్ల గణన చేయాలని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. కాబట్టి సెన్సెస్2027 విధుల కేటాయింపులో సీనియారిటీ పాటించకుండా అవకతవకలకు పాల్పడిన టేకులపల్లి మండల విద్యాశాఖాధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది టేకులపల్లి మండల అధ్యక్షులు హరికుమార్ ప్రధాన కార్యదర్శి టి. లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి బి. రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు బి. కిషోర్ సింగ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య, జిల్లా కార్యదర్శి హాతీరామ్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వీరన్న, మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ రామచంద్ర రావు చందర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు ఎన్నటికీ మరువలేనివి

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు

<u>కామేపల్లి, మే 21 ప్రభాతవార్త:</u>

మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు ఎన్నటికీ మరువలేనివని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబా బు అన్నారు.మండల కేంద్రమైన కామేప ల్లి లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువా రం రాజీవ్



గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దేశం కోసం గాంధీ కు టుంబం తమ రక్తాన్ని అర్పించిందని అన్నారు.భారత మాజీ ప్రధానులు ఇంది రా గాంధీ,రాజీవ్ గాంధీ దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన మహానేతలని వారిని భారత ప్రజ లు ఎన్నటికీ మరిచిపోలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు పు చ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ సెక్ర టరీ షేక్ పతే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.గబ్రు నాయక్, పోట్ల శ్రీకాంత్, సూదనపు కో టయ్య,వివిధ,గ్రామ శాఖ అధ్యక్షులు, స ర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

### నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

<u>నేలకొండపల్లి, మే 21 ప్రభాతవార్త:</u>

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. భారతరత్న, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి లోని పీఎస్ఆర్ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజీవ్ గాంధీ సేవలను వారు కొనియాడారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ మైసా శంకర్, అజయ్ తండా, రాజారాంపేట, పైనంపల్లి గ్రామాల సర్పంచ్ లు తేజావత్ శివాజీ, రాయపూడి రామారావు, కుక్కల నరేష్, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, దోసపాటి చంద్రశేఖర్, గుండా బ్రహ్మం, పసుపులేటి ఉపేందర్, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, రెడ్డిమల్ల బాబురెడ్డి, గుడిబోయిన వెంకటేశ్వర్లు, జంగం లక్ష్మీ నారాయణ, దండా సత్యనారాయణ, వాకా శ్రీనాథ్, కూరాకుల నాగేశ్వరరావు, సామాల కోటేశ్వరావు, అనంత సత్య నారాయణ, గుడిపాటి ముక్కంటి, చిట్టెంశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు.



# పంట మార్పిడిలతో చీడ పీడలను నివారించుకోవచ్చు

<u>అశ్వారావుపేట అర్బన్, మే 21 ప్రభాతవార్త:</u>

పంట మార్పిడి విధానంతో చీడ పీడలను, కలుపుమొక్కలను నివారించుకోవచ్చునని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. గురువారం స్థానిక వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని అల్లిగూడెం, పండువారిగూడెం గ్రామాలలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని





నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, స్రవంతి, నాగాంజలి, శిరీషలు రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. భూసార పరీక్షల ఆధారంగా సిఫారసు చేసిన మోతాదులోనే ఎరువులను నేలకు అందించాలని, సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను, పచ్చి రొట్ట ఎరువుల ఉపయోగాలను రైతులకు తెలియజేశారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, సాగు ఖర్చులు తగ్గించుకునే మార్గాలపై అవగాహన కల్పించారు. పచ్చి రొట్ట ఎరువుల (జీలుగ, జనుము,వంటివి) వినియోగం, సేంద్రీయ వ్యవసాయం వైపు మళ్లడం ద్వారా వచ్చే దీర్ఘకాలిక లాభాలను వివరించారు. పంటలకు ఆశించే తెగుళ్లు, పురుగుల నివారణకు జీవామృతం, ఘన జీవామృతం, వేపనూనె, దశపర్ణి కషాయాలను సొంతంగా తయారుచేసుకుని వాడుకోవాలని వివరించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు నీటి యాజమాన్యంపై, అంతర పంటలపై కీలకమైన సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే జారె

<u>దమ్మపేట, మే 21, ప్రభాతవార్త:</u>

భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కొనియాడారు. గురువారం మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశాన్ని ఆధునిక సాంకేతిక (టెక్నాలజీ) రంగంలో ప్రపంచ దేశాల సరసన నిలబెట్టడంలో రాజీవ్ గాంధీ పాత్ర ఎంతో అద్వితీయమైందని పేర్కొన్నారు. నేడు దేశంలో సాగుతున్న సమాచార సాంకేతిక (ఐటీ) విప్లవానికి ఆయనే తొలి పునాది వేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






# నూతన ఎస్ఐకి ఆర్యవైశ్య సంఘం ఘన సత్కారం

<u>దమ్మపేట, మే 21, ప్రభాతవార్త:</u>

దమ్మపేట పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐని దమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు గురువారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎసఐగా బాధ్యతలు




చేపట్టిన ఎసఐ రాజేష్‌ని ఆర్యవైశ్య సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ సంఘం తరఫున ఎసఐని శాలువాతో ఘనంగా సత్కరించారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, వ్యాపార వర్గాల సమస్యల పరిష్కారానికి తమ ఆర్యవైశ్య సంఘం ఎల్లప్పుడూ పోలీసు శాఖకు పూర్తి సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ అత్తులూరి సతీష్ కుమార్, గౌరవ సలహాదారులు మాడ లక్ష్మీ నారాయణ, సెక్రటరీ దారా శ్రీనివాసరావు, ట్రెజరర్ దారా వెంకటేశ్వరరావు, డి శ్రీనివాసరావు, చిన్ని ప్రసాద్, భీమవరపు శ్రీనివాసరావు, పసుమర్తి సత్యనారాయణ, కంభంపాటి కృష్ణ, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్

### రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీసిన జూపల్లి

<u>అశ్వారావుపేట రూరల్, మే 21, ప్రభాతవార్త:</u>

అశ్వారావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించిన ఆయన అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మందుల పంపిణీ, అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది, వైద్యులతో మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రజల ఆరోగ్య విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి, అశ్వారావుపేట యూత్ నాయకులు జూపల్లి ప్రమోద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు మిండా హరిబాబు, చిన్నంశెట్టి శ్రీను, నార్లపాటి మోనిక, నార్లపాటి దివాకర్, నండ్రు రమేష్, కాసాని పద్మశేఖర్, తాడేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



## గోవిందు తండాలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**పైప్ లైన్ వాల్ ఛాంబర్లో ఏర్పాటునాలుగు జోన్లుగా నీటి సరఫరా**

*కారేపల్లి మే 21 ప్రభాతవార్త*

సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలో గల గోవిందు తండా గ్రామం నందు నీటి సమస్యకు గ్రామపంచాయతీ పాలకవర్గం శాశ్వత పరిష్కారం చేపట్టారు. గ్రామంలో కుటుంబాలకు నీటి సరఫరా జరిగేలా ఇటీవల చర్యలు తీసుకున్నారు. ప్రధాన రహదారి మార్గము నుండి కొత్తగా పైపులైను ఏర్పాటు చేయడంతో పాటు వాల్ చాంబర్లు నిర్మించారు. అదేవిధంగా నాలుగు జోన్లుగా ఏర్పాటుచేసి 33 కుటుంబాలకు మూడు గంటల చొప్పున నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టడంతో గ్రామం మొత్తం నీటి సరఫరా మెరుగుపడింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ మాట్లాడుతూ సుమారు 1,70,000 లో నూతన పైపులైన్ ఏర్పాటు చేయడంతో పాటు వాల్ చాంబర్ల నిర్మాణం చేపట్టామన్నారు. వేసవి కాలంలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు పనిచేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీలో మిగిలిపోయిన అంతర్ రహదారులకు సీసీ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. వర్షాకాలంలో జంగాల బజారు వద్ద ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కరించే క్రమంలో సంబంధిత అధికారులతో మాట్లాడామని త్వరలోనే పనులు చేపడతామన్నారు. అదేవిధంగా పంచాయతీలో రైతులు గ్రామస్తులు నో వోల్టేజ్ సమస్యతో పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నూతనంగా ఏర్పాటు చేయనున్న విద్యుత్ సబ్స్టేషన్ పనులు ప్రారంభమయ్యేలా కృషి చేస్తున్నట్టు తెలిపారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో వార్డుల వారీగా గుర్తించిన సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చెట్లను నరికారు..వదిలేశారు దుకాణాల ముందు అధ్వానం.

*ఏన్కూరు,మే 21, ప్రభాతవార్త :*

ఏన్కూరు నుంచి నాచారం వరకు రోడ్డు విస్తరణ పనులలో భాగంగా..మండల కార్యాలయాల దగ్గర రోడ్డుకి ఇరువై పులా ఉన్న చెట్లను నరికి వేశారు.రోజులు గడుస్తున్నప్పటికీ నరికిన చెట్ల కొమ్మలను తొలగించకపోవడంతో మండ ల పరిషత్తు..వ్యవసాయ మార్కెట్ కాంప్లెక్స్ దుకాణాలు ఎదుట అద్వాన పరిస్థితి నెలకొంది.చెట్లను నరికి వేసే విష యంపై చూపించే శ్రద్ధ..తొలగించే దానిపై అధికారులు శ్రద్ధ చూపించకపోవడంతో వాహనదారులు..గ్రామస్తులు అ సంతృప్తి..ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఏన్కూరు నుంచి రేపల్లెవాడ వైపు వెళ్లే రోడ్డుకి ఇరువైపులా కూడా చెట్లను న రికివేసి వదిలేశారు.అలానే కొత్తగూడెం వైపు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా పెట్రోల్ బంకు వరకు ఉన్న చెట్లను కూడా న రికి వదిలేయడంతో వాహనదారులు అసౌకర్యానికి గురవుతున్నారు.రోడ్డుకి ఇరువైపులా చెట్లను నరికేసి అలాగే వ దిలివేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది.అదే విధంగాఆయా షాపుల నిర్వాహకులు కూడా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందిం చి రోడ్డుకి ఇరువైపులా పడి ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



## తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చును తగ్గించండి

**వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వి.చైతన్య**

**అవసరం మేరకు రసాయనాలను వాడి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలి కామేపల్లి ఏవో బి.తారా దేవి**

*కామేపల్లి, మే 21 ప్రభాతవార్త:*

రైతులు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించాలని వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వి.చైతన్య, ఏవో బి.తారా దేవి పిలుపునిచ్చారు.కామేపల్లి మండలం పొన్నెకల్లు రైతు వేదికలో జిల్లా వ్యవసాయ శాఖ సహకారంతో గురువారం నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.రైతులకు పలు సూచనలు,సలహాలు చేశారు.అవసరం మేరకు రసా యనాలను వినియోగించి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని అనే అంశాపై అవగాహన కల్పించారు.అదే విధంగా సాగు నీటిని ఆదా చేసి బావితరాలకు అందిం చాలని,పంట మార్పిడిని పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందాలని కోరారు.సేంద్రీయ వ్యవసాయం పై కూడా అవగాహన కల్పించారు.రైతులు పచ్చిరొట్ట విత్తనాలు వేసుకోవాలని, సేంద్రియ కార్బనం పెరిగే విధంగా యాజమాన్య పద్ధతులు పాటించాలని కోరారు.విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు పాటించాల్సి న జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ వి స్తరణ అధికారి ఉష, పొన్నెకల్ ఉప సర్పంచ్ మల్లెల వసంతరావు,రైతులు వల్లభినేని అశోక్, అనుమంచినేని శరత్, అ నుమంచినేని శ్రీనివాసరావు, రమేష్, బొల్లు మురళి, నరసింహారావు,అశోక్ రెడ్డి, కోయడ తిరుమలి, కోటేశ్వరరావు, నారాయణ పాల్గొని వారి సందేహాలను శాస్త్రవేత్తలతో నివృత్తి చేసుకున్నారు.



## స్వాతంత్ర సమరయోధుని పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, మల్లిబాబు యాదవ్

*కామేపల్లి, మే 21 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు బైరెడ్డి నారాయణరెడ్డి (98) అనారోగ్య కారణాలతో మృతి చెందారు.వారి పార్థివ దేహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి షేక్ ఫతే మహ్మద్, టిపిసిసి మెంబర్ పుచ్చకా యల వీరభద్రం,జిల్లా నాయకులు ఏపూరి మహేందర్ కుమార్ గురువారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.వారు చేసిన త్యాగాలను, స్మృతులను గుర్తు చేసుకుంటూ దేశం ఒక స్వాతంత్ర సమర యోధుని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు.వారి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శ నీయమని పేర్కొన్నారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్ల పూడి రాంబాబు, జిల్లా నాయకులు తోటకూరి శివయ్య,ఎడ్లపల్లి శేషగిరిరావు, రాయల ఉపేందర్,కోటి, కొత్త లింగాల పంచాయతీ వార్డు మెంబర్లు,కాంగ్రెస్ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.






## స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

*వైరా టౌన్ మే 21 (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి, రింగ్ రోడ్డు సెంటర్‌లోని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువతకు ఆధునిక భారత నిర్మాణ దిశగా దారిచూపిన దూరదృష్టి నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. గ్రామీణాభివృద్ధి, సమాచార సాంకేతిక రంగ ప్రోత్సాహం, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం వంటి ఎన్నో సంస్కరణలకు ఆయన పునాది వేశారని గుర్తు చేశారు.దేశ ప్రజల హృదయాల్లో రాజీవ్ గాంధీ సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆయన జీవితం ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ కి నివాళులు అర్పించారు.



## ఇంటిగ్రేటెడ్ స్కూల్ భావన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు**

*వైరా టౌన్ మే 21 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ కేంద్రంలోని టీఎస్ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గురుకుల పాఠశాలలో నూతనంగా 200 కోట్ల రూపాయలతో తో నిర్మాణం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూలు భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ భవనాలు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. పేదల కోసం వృద్ధుల కోసం పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం రైతులకు రైతు రుణమాఫీ పథకాలు అందించటం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, ఏదునూరు సీతారాములు, డాక్టర్ కాప మురళీకృష్ణ, పమ్మి అశోక్, మచ్చా బుజ్జి మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## ఆర్థిక సంక్షోభంలో కల్లూరు పురపాలక సంఘంపేరుకుపోతున్న బకాయిలు

### ఇది కల్లూరు పురపాలక సంఘం పరిస్థితి

*కల్లూరు, మే 21, (ప్రభాతవార్త):*

కల్లూరు మున్సిపాలిటీ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతోంది. వస్తున్న ఆదాయం, ప్రస్తుతం ఖర్చులకు చాలా వ్యత్యాసం ఉండటంతో చెల్లించాల్సిన బకాయిలు నానాటికి పేరుకుపోతున్నాయి. కల్లూరు మున్సిపాలిటీలో మొత్తం 98 మంది సిబ్బంది ఉన్నారు. వీరందరికీ నెలకు సుమారు రూ.18 లక్షలు వేతనాలుగా చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే 9 నెలల బకాయి రూ.1.62 కోట్లు చెల్లిం చాల్సి ఉండగా ఇటీవల కార్మికులు ఇటీవల సమ్మె చేపట్టారు. రెండు నెలల వేతనాలు చెల్లిస్తామని అధికారులు ఇచ్చిన హామీ మేరకు తిరిగి విధుల్లో చేరారు. మున్సిపాలిటీకి ఆదాయ వనరులు ఇంటి పన్నులు, అద్దెలు కలిపి ఏటా రూ.1.21 కోట్లు మాత్రమే వస్తుంటాయి. కానీ కేవలం సిబ్బంది వేత నాలకే రూ.1.80 కోట్లు చెల్లించాల్సి రావటంతో అధికారులు సతమతమవుతున్నారు. తొమ్మిది గ్రామ పంచాయతీలతో మున్సిపాలిటీ ఏర్పాటు.. 2025 సంవత్సరం మే నెలలో కిష్టయ్య బంజరు, పుల్లయ్య బంజరు, హనుమతాండ, వాచానాయక్ తండా, తూర్పు లోకవరం, పడమర లోకవరం, కప్పలబంధం గ్రామాలను కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీలో విలీనం చేసి కల్లూరు మున్సిపాలిటీ గా ఏర్పాటు చేశారు. విలీనం చేసిన గ్రామ పం చాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు 1.60 కోట్లు రావాల్సి ఉన్నా రాకపోవడంతో కల్లూరులో నిధుల సంక్షోభం ఏర్పడింది. కార్యదర్శుల బకాయిలు తీర్చేది ఎట్లా..?కల్లూరు మున్సిపాలిటీలో విలీన సమయంలో ఏడు పంచాయతీల కార్యదర్శులు గత రెండేళ్ల నుంచి ఆయా గ్రామ పంచాయతీలలో అభివృద్ధి కార్యక్ర మాలకై తమ సొంత డబ్బులు వెచ్చించి పనులు చేయించారు. కల్లూరుతో పాటు ఏడు జీపీలకు రూ.2.86 కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉంది. 15వ ఆర్థిక సంఘం నిధులు వస్తేనే ఈ బకాయిలు చెల్లించే అవకాశం ఉంటుంది. గుదిబండలా ట్రాక్టర్లు..కల్లూరు మున్సిపాలిటీలో ఎనిమిది ట్రాక్టర్లు ఉన్నా యి. గత గ్రామ పంచాయతీలో ఒక్కొక్క పంచాయ తీకి ఒక ట్రాక్టర్ ను కొనుగోలు చేయగా నెలకు ఈఎంఐ రూ.15 నుంచి రూ.18వరకు చెల్లించాల్సి ఉంది. పంచాయతీల విలీనంతో మున్సిపాలిటీలో నెలకు రూ.1.20 లక్షల వరకు ఈఎంఐలు చెల్లించాలి. ఆర్థిక సంక్షోభ నిధులు వచ్చే వరకు కల్లూరు మున్సిపాలిటీలో నిధుల కటకట ఉంటుంది.అవసరానికి మించి సిబ్బంది...కల్లూరు మున్సిపాలిటీలో అవసరానికి మించి సిబ్బంది పని చేస్తున్నారనే విమర్శలు వస్తు న్నాయి. గత మేజర్ గ్రామపంచాయతీలో 45మంది సిబ్బంది ఉండగా.. ఏడు గ్రామ పం చాయతీల నుంచి 53 మందితో మొత్తం 98 మంది ఉన్నారు. సిబ్బంది ఎక్కువగా ఉన్న ప్పటికీ ఆదాయ వనరుల లేక ఇబ్బందులు పడుతున్నారు.







## కూసుమంచిలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

*కూసుమంచి, మే 21 (ప్రభాతవార్త ) :*

భారత మాజీ ప్రధానమంత్రి, ఆధునిక భారత నిర్మాణ శిల్పి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కూసుమంచి గాంధీ చౌక్ నందు నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం పాల్గొని నివాళులు అర్పించారు. ఈ



సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన దేశాభివృద్ధికి చేసిన సేవలను స్మరించుకున్నారు. యువతకు సాంకేతిక విజ్ఞానాన్ని చేరువ చేయడంలో, దేశాన్ని ఆధునికీకరణ దిశగా నడిపించడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి,డి సీసీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హాఫిజ్, సర్పంచ్ లు కొండ కృష్ణవేణి, బాణోతు నాగేశ్వరరావు,బదావత్ నరేష్ బొంగా నాయక్,మక్కా రామకృష్ణ, బోడా వీరు నాయక్, సైదా నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు....

*సత్తుపల్లి మే 21 (ప్రభాతవార్త*

భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న, స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు సత్తుపల్లిలో గురువారం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.సత్తుపల్లి పట్టణంమెయిన్ రోడ్ లో గల మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే దంపతులు, ఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్ బాబులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ నాడు ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టారని, ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, ఏఎంసీ చైర్పర్సన్ దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ చౌదరి, కాంగ్రెస్ ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు,గాదె చెన్నారావు, పింగళి శామ్యూల్, మహమ్మద్ కమల్ పాషా, పార్టీ ప్రముఖులు పలువురు పాల్గొన్నారు.ఏం సూర్ లో...సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద ఆదేశాలతో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మర్లపాడు సెంటర్లో గురువారం రాజీవ్ గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి మర్లపాడు సర్పంచ్ కనుమాల ఆంధ్రయ్య మాజీ సర్పంచ్ పావని శ్రీనివాసరెడ్డి దాసరి కృష్ణారెడ్డి కార్యదర్శి వంట్లాచంటి, నడిపల్లి సతీష్, పుచ్చకాయల కాంతారెడ్డి, జగన్ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



## పాత లింగాలలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి నివాళులర్పించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

*కామేపల్లి, మే 21 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం పాత లింగాల గ్రా మంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని అన్నారు.దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు.అభివృద్ధి చెం దుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచే శారు.దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమ సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.దేశ ఐక్యత కోసం ప్రాణాలు పణంగా పెట్టి న వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. రాజీవ్ గాంధీ దేశ చరిత్రలో గొప్ప పేరు తెచ్చుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గింజల నర సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు, కొత్త లింగాల సర్పంచ్ ఇట్ట శ్రీనివాస్ రావు, పాత లింగాల మాజీ సర్పంచ్ కిన్నెర నాగయ్య, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలో త్ బాన్ సింగ్,మండల కాంగ్రెస్ నాయకు లు దేవేండ్ల రామకృష్ణ, నల్లమోతు వెంక ట నరసయ్య, అజ్మీర శివ, గండు సాగర్,వరి కోల్లు సైదులు, బాలు, చామంతుల విశ్వనాథం, తోటకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న ఐకెపి వివోఏ ల నిరవధిక సమ్మె

### స్తంభించిన లావాదేవీలు, కార్యకలాపాలుఇబ్బందులు పడుతున్న మహిళలు•

*కల్లూరు, మే 21, (ప్రభాతవార్త):*

కల్లూరు మండల ఐకెపి వివో ఏ లు నిరవధిక సమ్మెతో మండలంలో కార్యకలాపాలు నిలిచిపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. స్వయం సహాయక సంఘాల వారికి బ్యాంకు రుణాలు, గ్రామ సమాఖ్య, చిన్న సంఘాల సమావేశాలు, రుణాలు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్ ఆర్ ఎల్ ఎం రుణాలు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు, అంగనవాడి యూనిఫామ్ ,గ్రామ సమైక్య రుణాలు, మండల సమైక్య నుంచి గ్రామ సమైక్యలకు రుణాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు సేవలు, గ్రామపంచాయతీ స్థాయి సేవలు ,స్త్రీ నిధి రుణాలు, స్వయం సహాయక సంఘాల అకౌంటింగ్ 15 రకాల అంతర్జాల యాప్ లు కార్యకలాపాలు రుణ సేవలు జీవనోపాదులు మహిళకు అందిస్తున్న సంక్షేమ పథకాలు సుమారుగా 100 కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు వివో ఎలనిరవధిక సమ్మెతో పూర్తి స్థాయిలో నిలిచిపోవడంతో మహిళా సంఘాలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వివోఏలకు ఉద్యోగ భద్రత, వేతనం 20000 ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ అమలు పరచాలని ,అర్హులైన వారికి సీసీ పదోన్నతి కల్పించాలని, కోరుతూ ఈనెల 18వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నందున పూర్తిస్థాయిలో గ్రామ, మండల స్థాయిలో కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు అన్ని పనులు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గత 20 సంవత్స రాలుగా అతి తక్కువ వేతనంతో వెట్టిచాకిరికి గురవుతూ ఉన్నామని అధికారులు ప్రభుత్వం ఆలోచించి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నారు. లేనిచో దశల వారి ఆందోళనలు తో ఇంకా ఉధృతం చేస్తామని వివోఏలు హెచ్చరికలు చేస్తున్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారం చెయ్యాలి....

### రాష్ట్ర రెవెన్యూమంత్రి, ఎమ్మెల్యే ని, కలిసి వినతి పత్రాలు ఇచ్చిన దండు...

*సత్తుపల్లి మే 21 (ప్రభాత వార్త*

సత్తుపల్లి ఎంబి గార్డెన్లో గురువారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పలు రకాల సమస్యలు సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాలు ఇచ్చినట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ తెలిపారు. ముఖ్యంగా సత్తుపల్లి పట్నంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వాటితో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటితోపాటు చెరుకుపల్లి పంచాయతీ తుమ్మల నగర్ గ్రామంలో గత 40 ఏళ్లుగా పోడు కొట్టి సాగు చేసుకుంటున్న భూములను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హరితహారం పేరుతో మొక్కలు వేయడం జరిగిందని దాన్ని తీసి మరల పేదలకు గిరిజనులకు సిందే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అదేవిధంగా గతంలో ఇల్లుండి ఆర్ వై ఎఫ్ ఆర్ పట్టాలు పొందిన భూమిలో ఇల్లు కట్టుకుంటున్న తాటి వీరభద్రం వికలాంగుడు ఇంటిని ఫారెస్ట్ అధికారులుఅడ్డుకుంటున్నారని ఆ ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి ఫారెస్ట్ అధికారులు పిలిపించి సమస్య సాల్వ్ చేయాలి ఇంటి నిర్మాణానికి చర్యలు తీసుకోమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది..



# 3 నెలల్లో బీటీ రోడ్డు పూర్తి చేయాలి...

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**నర్సింహులగూడెం అభివృద్ధికి ఇప్పటికే 17 కోట్ల నిధులు మంజూరు**

**రూ.7.15 కోట్లతో నర్సింహులగూడెం - గోప తండా బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండా వద్ద బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

*కూసుమంచి మే21 (ప్రభాతవార్త ) :*

మూడు నెలల్లో నర్సింహులగూడెం నుంచి గోప తండా వరకు బీటీ రోడ్డు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండా వద్ద నర్సింహులగూడెం నుంచి గోప తండా వరకు 7 కోట్ల 15 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎంపీగా ఉన్న సమయంలో ఈ రహదారి సమస్యల కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎన్నోసార్లు ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంతో నేడు మంత్రి స్థాయికి ఎదిగానని, మంత్రి హోదాలో ఈ రహదారి నిర్మాణానికి అవసరమైన అన్ని నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. 7 కోట్ల 15 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ బీటీ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవం నిర్వహిస్తామని వెల్లడించారు. నర్సింహులగూడెం గ్రామ అభివృద్ధికి ఇప్పటి వరకు మొత్తం 17 కోట్ల నిధులనుమంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థికపరిస్థితులు అనుకూలంగా లేకపోయినా ప్రజల సంక్షేమాన్ని ప్రభుత్వం నిరంతరం కొనసాగిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.గురుకులాల్లో డైట్ ఛార్జీలను 40 శాతం పెంచడంతో పాటు కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. యువతకు 72 వేల ఉద్యోగాలు కల్పించామని, రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేశామని మంత్రి పేర్కొన్నారు. సన్న ధాన్యానికి 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు ఎర్రగడ్డ తండా బీటీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పనుల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ పంచాయతీ రాజ్ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సర్పంచులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## భారతరత్న మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి.

**ఖమ్మం రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట వీరభద్రం**

*ప్రభాతవార్త, ఖమ్మం రూరల్*

భారతరత్న మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి ఖమ్మం రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట వీరభద్రం అన్నారు. భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 35 వర్ధంతి వేడుకలు ఖమ్మం రూరల్ మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ

ఈ భారత దేశానికి గాంధీ కుటుంబం చేసిన సేవ, త్యాగం వెలకట్ట లేనిది రాజీవ్ గాంధీ 1944 ఆగస్టు 20న ముంబాయ్ లో జన్మించారు వారు 1981 లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు తల్లి ఇందిరా గాంధీ 1984 లో హత్య కు గురి కాగా అనంతరం వచ్చిన ఎన్నికల్లో రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో భారీ విజయం సాధించి అత్యంత పిన్న వయసులో భారత దేశ ప్రధాన మంత్రి అయ్యి చరిత్ర రాశారు అదేవిధంగా అయన పరిపాలన లో ఎన్ని చారిత్రాత్మక మైన నిర్ణయాలు తీసుకొని అయన పాలనలో ట్రెండ్ సృటించారన్నారు. యువత ఓటింగ్ వయోపరిమితి 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరకు తగ్గించి లక్షలాది యువత కు ఓటు హక్కును కల్పించారని గుర్తుచేశారు. నవోదయ జవహర్ విశ్వ విద్యాలయాలు స్థాపించారు, గ్రామ స్థాయి నుండీ పంచాయతీరాజ్ వ్యవస్థ ను బలోపేతానికి కృషి చేసిన ఘనత రాజీవ్ గాంధీది,రాష్ట్రల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్రలను సంబందాలకు సిపర్సు చేశారు, ఐటీ రంగానికి పునాది వేసి టెలీ కమ్యూనికేషన్, రైల్వే రిజర్వేషన్ కంప్యూటరికరణ చేసిన నాయకులు రాజీవ్ గాంధీ, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు దురదృష్టకరంగా 1991 మే 21 వ తారీకు నాడు శ్రీ పెరంబుదూర్ లో ఎన్నికల ప్రచారం లో ఎల్ టీ టీ ఈ మహిళా ఆత్మహుతి దాడికి గురై 46 వయసు లో మరణించారు అయన మరణంతరం భారత దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న ఇచ్చారు, అయన రాజకీయ వారసత్వం గా రెండు సార్లు అయన తెలంగాణ తల్లి సోనియామ్మ కు ప్రధాన మంత్రి గా అవకాశం లభించిన తృణ ప్రాయం గా వదిలేసారు అదేవిధంగా వారికీ కుమారుడు జననేత లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, కుమార్తె వయోనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ కలిసి అధికారం లో వున్నా బీజేపీ ని ఎప్పటికి అప్పుడు వారి తప్పులను చూపిస్తూ ఒంటెద్దు పోకడలను అడ్డుకట్ట వేస్తూ ప్రజా పక్షనా పోరాటం చేస్తున్నారు అని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలేపల్లి గ్రామ సర్పంచ్ బత్తిని మహేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మద్ది మల్లారెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు బండి జగదీష్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముక్క శేఖర్ గౌడ్, మారెమ్మ గుడి మాజీ ఛైర్మన్ లింగ శ్రీనివాస్ రావు, సర్పంచ్‌లు జాన్ రెడ్డి, బండి సతీష్, మాజీ సర్పంచ్ మద్ది వీరారెడ్డి, మాజీ సర్పంచ్ కుర్మా రావు, మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్స్ ముత్యం చిన్న కృష్ణారావు, పంతులు నాయక్, ఉప్పగండ్ల ప్రసాద్. పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరెంపుల రామయ్య, దండ్యాల బాబు, తనకంపాడు మాజీ సర్పంచులు కేతినేని వేణు, వీరెల్లి ప్రసాద్, కొప్పుల నాగేశ్వరరావు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు మందలపల్లి నాగమణి, మాజీ సర్పంచ్ బోజ్యా నాయక్, ప్రతాప్ నేని రఘు, బోజడ్ల రవి, రామస్వామి, మాధవ రెడ్డి, సింగి రెడ్డి, సుదర్శన్, కళింగ రెడ్డి, నాగిరెడ్డి, గునిగంటి సురేష్ పాల్గొన్నారు.



## సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గా షేక్ ఫతే మహమ్మద్ నియామకం

*కామేపల్లి, మే 21 ప్రభాతవార్త:*

ఖమ్మం జిల్లా లో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సంస్థా గతంగా బలోపేతం చేయుటం కొరకు డిసిసి ప్రత్యేక దృష్టి సారించింది.అందులో భాగంగానే కామేపల్లి మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి షేక్ ఫత్తే మహమ్మద్ ను సింగరేణి మండలం లోని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను సమీక్షి ం చుటకు,మండల



కాంగ్రెస్ కమిటీ, గ్రామ కాంగ్రెస్ కమిటీలు,బూత్ కమిటీలు వేయుటకు తద్వారా పార్టీని బలోపేతం చేయడం కొరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున ఇన్చార్జిగా నియమి ంచినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనా రాయణ గౌడ్ గురువారం తెలిపారు.ఈ మేరకు నియామక పత్రాన్ని ఫత్తే మహమ్మద్ కు అందజేశారు.




## గ్రామ దీపికలు వర్సెస్ గ్రామ సమాఖ్యల మధ్య వివాదం

**ఐకేపీ కార్యాలయం వద్ద ఘర్షణ**

**ఏపీయం నిర్లక్ష వైఖరి పై గ్రామ దీపికల ఆగ్రహం**

**పోలీసుల రంగ ప్రవేశం**

*నేలకొండపల్లి మే 21 ప్రభాతవార్త*

:నేలకొండపల్లి లోని ఐకేపీ కార్యాలయం వద్ద గురువారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఐకేపీ కార్యాలయంలో సీఆర్పీలతో గ్రామ సమాఖ్య అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న సమ్మె లో ఉన్న గ్రామ దీపికలు ఐకేపీ కార్యాలయం వద్దకు వచ్చారు. తొలుత కార్యాలయం వద్ద ఐకేపీ ఏపీయం సురేందర్ బాబును



కలిసి మాట్లాడేందుకు వేచి ఉన్నారు. చాలా సేపటి వరకు గ్రామ దీపికలను కలవకుండా ఆయన తన పనులలో పూర్తిగా నిమగ్నమయ్యారు. తమ పట్ల నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్న ఏపీఎం వైఖరి పట్ల గ్రామ దీపికలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను ఎందుకు పట్టించుకోవటం లేదని ఏపీఎం సురేందర్ బాబును వారు ప్రశ్నించారు. మీరు సమ్మెలో ఉన్నారు, కార్యాలయంకు ఎందుకు వచ్చారు, మీతో మాకు పని లేదంటూ వారితో ఏపీఎం సురేందర్ బాబు వాగ్వివాదంకు దిగారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా మీరు సమ్మె అంటూ ఇబ్బందులు పెడుతున్నారని గ్రామ దీపికల పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గ్రామ దీపికలు కూడ తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు అక్కడకు వచ్చి గ్రామ దీపికలను చూసి నవ్వుతూ హేళనగా వ్యవహరించారు. అంతటితో ఆగకుండా కార్యాలయం బయట టెంట్ వేసుకుని నిరసన తెలపండి అంటూ చెప్పడంతో గ్రామ దీపికలు సైతం కోపోద్రిక్తులయ్యారు. దీంతో ఐకెపి కార్యాలయం ఆరుపులు, కేకలతో దద్ధరిల్లింది. ఇరు వర్గాల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం జరిగింది. ఈ ఘర్షణ విషయం తెలుసుకున్న నేలకొండపల్లి ఏఎస్సై, సిబ్బందితో సంఘటనా స్థలంకు చేరుకుని ఇరు వర్గాల వారితో చర్చించారు. సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వటంతో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామ దీపికల సంఘం ప్రతినిధులు రాజపుత్ర పార్వతీబాయి, శ్రీలక్ష్మి ్ర, సుధారాణి, రేష్మ, లక్ష్మి ్ర, వనజ, విజయ, వాణి, శేషమ్మ, మమత, సుజాత, భారతి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ళను వేగవంతం చేయండి

**మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్**

*నేలకొండపల్లి, మే 21 ప్రభాతవార్త:*

ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ల వేగవంతం చేయాలని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. కొనుగోళ్ల కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యం, మౌలిక వసతుల లేమి, తరుగు తేమ పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని ఆయన చెప్పారు. గురువారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్ కుఆయన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మల్లె బోయిన గోవిందరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పుట్టా సత్యనారాయణ, మండల నాయకులు సయ్యద్ మోహినుద్దీన్ ,కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు



# సోలార్ ఎనర్జీ నిల్వ... సింగరేణికి సిరులు

### మిగులు సోలార్ విద్యుత్కు విలువ తెచ్చిన సింగరేణి

### మిగులు సోలార్ విద్యుత్ను నిల్వ చేస్తున్న బీఈఎస్ఎస్

### బీఈఎస్ఎస్తో రూ.26 లక్షల ఆదా

కొత్తగూడెం టౌన్, మే 21 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణిలో ఏర్పాటు చేసిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ సత్ఫలితాన్ని ఇస్తోంది. పగటిపూట ఉత్పత్తి జరిగే సోలార్ విద్యుత్తులో వినియోగించబడని విద్యుత్తును ఉచితంగా గ్రిడ్ కు సరఫరా చేయకుండా, బ్యాటరీలో నిలువ చేసుకొని, అవసరమైనప్పుడు వాడుకునే అవకాశం కలిగించే ఈ వ్యవస్థ సింగరేణికి ఆర్థిక లబ్ధి చేకూర్చుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు నాలుగు నెలల క్రితం మందమర్రి ఏరియాలోని 28 మెగావాట్ల సింగరేణి సోలార్ ప్లాంట్కు అనుబంధంగా 1 మెగావాట్ బ్యాటరీ ఎనర్జీ సిస్టమ్ నెలకొల్పడం జరిగింది. ఇందు కోసం రూ.2.5 కోట్లను యాజమాన్యం వెచ్చించింది.

**బీఈఎస్ఎస్ ఉపయోగం ఏమిటి?**

రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్తుకు అందిస్తున్న ప్రోత్సాహన్ని అందిపుచ్చుకొని సింగరేణితో సహా పలు రాష్ట్ర సంస్థలు సోలార్ విద్యుత్ ను



ఉత్పత్తి చేస్తున్నాయి. సింగరేణి సంస్థ ఇప్పటికే 8 చోట్ల 245.5 మెగావాట్ల సామర్థం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. వీటిలో 147 మెగావాట్ల సామర్థం గల ప్లాంట్లను ఓపెన్ యాక్సెస్ ప్లాంట్లుగా, మిగిలిన 98.50 మెగావాట్ల సామర్థం గల ప్లాంట్లను ఇన్ హౌజ్ ప్లాంట్లుగా గుర్తించి తెలంగాణ విద్యుత్తు గ్రిడ్డులకు అనుసంధానం చేసింది. ఈ ఇన్ హౌజ్ ప్లాంట్ల విద్యుత్తును కూడా తెలంగాణ విద్యుత్ శాఖ గ్రిడ్లకు అనుసంధానం చేసినప్పటికీ విద్యుత్ ఒప్పందం ప్రకారం ఇక్కడ స్థానిక అవసరాలకు వాడగా మిగిలిన విద్యుత్తుకు మాత్రం తెలంగాణ డిస్కము ఎటువంటి చెల్లింపులు జరపదు. మిగులు విద్యుత్తును కేవలం ఉచితంగానే గ్రిడ్డుకు సరఫరా చేయాల్సి ఉంటుంది. ఈ విధంగా ఇన్ హౌస్ ప్లాంట్ల నుండిరోజుకు వేలాది యూనిట్ల మిగులు విద్యుత్తును ఎటువంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా గ్రిడ్‌కు సరఫరా చేయడం జరుగుతోంది. అయితే ఈ మిగులు విద్యుత్తును కూడా సొమ్ము చేసుకోవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి సంస్థ రాష్ట్రంలోనే తొలిసారిగా ఒక మెగావాట్ సామర్థం గల బీఈఎస్ఎస్ ను మందమర్రి ప్లాంట్ లో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసింది. మందమర్రి లో గల 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ సమర్థంగా పనిచేస్తూ మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియా లలోని గనులకు, కాలనీలకు అవసరమైన విద్యుత్తును అందిస్తోంది.

అయితే స్థానిక విద్యుత్తు అవసరాలకు సరిపోగా ఇంకా కొంత విద్యుత్తు మిగిలిపోతుంది. ఈ నేపథ్యంలో మందమర్రి ప్లాంటు లో జనవరి నెలలో బ్యాటరీ ఎనర్జీ స్టోరీ సిస్టం ను సింగరేణి ఏర్పాటు చేసింది. అప్పటి నుండి ఇప్పటి వరకు బిఈ ఎస్ఎస్ యూనిట్ స్థానిక అవసరాలకు వినియోగించగా ఇంకా మిగిలిన 3,35,485 యూనిట్ల విద్యుత్తును నిల్వ చేసుకొని అవస రమైన సందర్భంలో వినియోగించుకుంది. తద్వా రా సింగరేణి సంస్థకు రూ. 25,66,460 ఆర్థిక లబ్ధి చేకూరింది. ఒక మెగావాటు సామర్థం గల బీఈఎస్ఎస్ యూనిట్ ఇంత పెద్ద మొత్తంలో విద్యుత్తును ఆదా చేయడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఇక్కడ ప్రయో గాత్మకంగా ఏర్పాటు చేసిన బీఈఎస్ఎస్ విజయ వంతం అవడంపై సింగరేణి యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మరిన్ని ప్రాజెక్టులను చేపట్టేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు యాజమాన్యం ప్రకటించింది.

## బాల ,బాలికలు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనపర్చాలి

### మేయర్ మూడ్ గణేష్

కొత్తగూడెం టౌన్, మే 21 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈనెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరిగే యూత్ ఫెస్టివల్ లో భాగంగా జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో త్రీ ఇంక్లైన్ లోని తెలంగాణ క్రీడమైదానంలో కొనసాగుతున్న రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న 50 మంది బాల, బాలికలకు గురువారం ఉదయం వివిధ కేటగిరిలో రెజ్లింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం నగర మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, జిల్లా క్రీడాధికారి యం పరంధామ రెడ్డి లు, టీ.పీ.సీ.సీ ప్రధాన కార్యదర్శి, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగ సీతారాములు పాల్గొన్నారు. ఈ పోటీలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొత్తగూడెం నగర మేయర్ మూడ్ గణేష్ లాంచనంగా ప్రారంభించారు. గెలుపొందిన బాల బాలికలకు పతకాలను సర్టిఫికెట్లను అందజేశారు . జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిర్నా ఇంచార్జ్ పెదపాటి కాశీ హుస్సేన్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో త్రీ ఇంక్లైన్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఈసం ప్రవళిక ,ఉప సర్పంచ్ పాల్తీయ లక్ష్మి ్ర, జిల్లా ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బరిగెలభూపేష్ , జిల్లా రెజ్లింగ్‌అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆదినారాయణ, గుగులోతుకృష్ణ, బోడ గణేష్ పలువురు కోచ్ లు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



### రూ.4.02 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

### తెల్దారుపల్లిలో రూ.9 కోట్లతో ప్రగతి పనులు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్

ప్రజల సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ 14వ వార్డు పరిధిలోని తెల్దారుపల్లి నుంచి రాముడు చెరువు మీదుగా ఖమ్మంకోదాడ రహదారి వరకు రూ.4.02 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 3.6 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెల్దారుపల్లి ప్రాంతంలో ఇప్పటికే రూ.9 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని, తాజా రోడ్డు నిర్మాణంతో స్థాని కులకు రవాణా ఇబ్బం దులు తొలగ నున్నాయని పేర్కొ న్నారు. ఎన్నికల హామీలన్నింటినీ ప్రభుత్వం క్రమ పద్ధతిలో నెరవేరుస్తోందని.. ఇంది రమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. త్వరలోనే కొత్త ఆసరా పింఛన్లు..రాబోయే మంత్రివర్గ సమావేశంలో కొత్త ఆసరా పింఛన్ల మంజూరుపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి వెల్లడించారు. నిరుద్యోగ యువతకు ఇప్పటికే 72 వేల ఉద్యోగాలు కల్పించామని, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడంతో పాటు సన్నధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నా మని వివరించారు. గురుకుల విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు గుర్తుచేశారు. అనం తరం అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలను మంత్రి, కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ అనిత, వైస్ ఛైర్మన్ తమ్మినేని నవీన్, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, పంచాయ తీరాజ్ ఎస్ఈ వెంకటరెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్ ఏదులాపురం మున్సిపాలిటీ అధ్య క్షుడు కిశోర్ అంబటి సుబ్బారావు దివ్య భద్రకాళి తదితరులు పాల్గొన్నారు.



## జనగణన హౌస్ లిస్టింగ్‌లో ఖచ్చితత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలి

### డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలీకేర్

కొత్తగూడెం, మే 21 ప్రభాతవార్త:



జనగణన కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న హౌస్ లిస్టింగ్ బ్లాక్ (హెచ్ఎల్‌బి) ప్రక్రియలో నమోదవుతున్న పొరపాట్లు, వాటి సవరణ విధానం, ఫీల్డ్ స్థాయిలో అధికారులు తీసుకోవాల్సి న జాగ్రత్తలు తదితర అంశాలపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, చార్జ్ ఆఫీసర్లు, హెచ్ఎల్‌బి సిబ్బందితో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలీకేర్ పాల్గొని పలు మార్గదర్శకాలు జారీ చేశారు. హౌస్ లిస్టింగ్ సమయంలో గృహాల వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, మౌలిక సదుపాయాల వివరాలు నమోదు చేసే సమయంలో నిరక్ష ్యం వహించకుండా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ఎక్కువగా దొర్లుతున్న సాధారణ తప్పులను వివరిస్తూ, వాటిని తక్షణమే సరిచేసే విధానంపై సూపర్వైజర్లు మరియు చార్జ్ ఆఫీసర్లకు అవగాహన కల్పిం చారు. నమోదు చేసిన వివరాలను పునఃపరిశీలించి డేటా ఖచ్చితత్వాన్ని నిర్ధారించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐడిఓసి కార్యాల యం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, సిపిఓ సంజీవరావు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత , పాటు సంబంధిత శాఖల చార్జ్ ఆఫీసర్లు పాల్గొన్నారు. జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించి నాణ్యమైన సమాచార సేకరణకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## ఉద్యోగులు సమయపాలన పాటించాలి

### ఐడీఓసీలోని వివిధ శాఖలను ఆకస్మికంగా తనిఖీ

### అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అంకిత్ సూచనలు...

కొత్తగూడెం, మే 21 ప్రభాతవార్త

ఐడీఓసీ కార్యాలయంలోని వివిధ శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన, క్రమశిక్షణ, ప్రజలకు అందించే సేవలపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్ జిల్లా విద్యాశాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, పౌర సరఫరాల శాఖ, కార్మిక శాఖ, ఉపాధి కల్పన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో సిబ్బంది హాజరు, విధుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. తనిఖీల సందర్భంగా కలెక్టర్ ప్రతి కార్యాలయంలోని సీట్ల వద్దకు వెళ్లి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న సీట్లను పరిశీలించి సంబంధిత ఉద్యోగులు ఇప్పటివరకు ఎందుకు విధులకు హాజరుకాలేదని అధికారులను ప్రశ్నించారు. సరైన కారణాలు తెలియజేయకుండా ఆలస్యంగా వస్తున్న సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని, ఈరోజు జీవితంలో కోత విధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, ప్రతి ఉద్యోగి ఉదయం 10:30 గంటలలోపు తప్పనిసరిగా కార్యాలయాలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. విధులకు హాజరైన ప్రతి ఉద్యోగి హాజరు రిజిస్టర్‌లో తప్పనిసరిగా సంతకం చేయాలని సూచించారు. నిర్ణీత సమయానికి కార్యాలయాలకు రాకపోవడం లేదా హాజరు రిజిస్టర్‌లో సంతకం చేయని వారిని గైర్హాజరుగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తారని, ఉద్యోగుల నిరక్ష ్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడకూడదని అన్నారు . ప్రతి శాఖలో అధికారులు, ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన, క్రమశిక్షణ, పారదర్శకత పెంపొందించేందుకు ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో

# త్రిశంకు స్వర్గంలో జె డి ఏవి పాఠశాల

## విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరం

## మే 25 వరకు వేచి చూసే ధోరణి?

## విద్యార్థుల అడ్మిషన్స్ జరుగుతాయా?

## ఫీజుల పెంపు పైనే పాఠశాల మనుగడ

*కారేపల్లి మే 21 ప్రభాతవార్త*

ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి గత ఐదు సంవత్సరాలుగా మంచి ఫలితాలు సాధిస్తున్న మాదారం జె డి ఏవి పాఠశాల పరిస్థితి నేడు త్రిశంకు స్వర్గం లా మారింది. కొన్ని సంవత్సరాలుగా ఎన్నో గిరిజన గ్రామాల విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యనందించిన జవహర్ దయానంద్ ఆంగ్ల వేదిక పాఠశాల మనుగడే నేడు కష్టతరంగా మారింది. కోట్లాది రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన మాదారం డోలమైట్ ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో విద్య అభివృద్ధికై చేసిన కృషి నేడు నిరుపయోగంగా మారనున్నదా అని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆర్థిక ఇబ్బందుల్లో సతమతమవుతున్న రాబోయే విద్యా సంవత్సరానికి ఎలాంటి ఇబ్బందులు లేవని డోలమైట్ మైన్ అధికారి స్వయంగా తెలిపిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఈ ప్రాంత గిరిజన గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులను అయోమయంలోకి నెట్టివేసింది. ఇప్పటివరకు మైన్స్ యాజమాన్యం ఎం ఓ యు సంబంధిత జె డి ఏ ఏవి యాజమాన్యంతో చేసుకోకపోవడం అడ్మిషన్స్ జరుగుతాయా పాఠశాల మూతపడుతుందా అనేది అర్థం కాని స్థితి నెలకొంది. ప్రస్తుతం పాఠశాలలో చదివే 450 మంది విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిన ఉన్నది. ఇకపోతే ఈ ప్రాంతంలో ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు ఎవ్వరు జోక్యం చేసుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. అయితే ఇటీవల జరిగిన పరిణామాలను బట్టి మే 25వ తేదీలోపు డోలమైట్ యాజమాన్యం నిర్ణయం పైనే పాఠశాల భవితవ్యం ఆధారపడనున్నది. జేడీఏవి ప్రిన్సిపాల్ పలుమార్లు మైన్స్ అధికారులను కలిసిన ఎలాంటి ప్రయోజనము లేకుండా పోయింది. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి జె డి ఏవి యాజమాన్యం చేస్తున్న కృషికి బాసటగా నిలుస్తారని నిరీక్షి స్తున్న గిరిజన కుటుంబాలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన జెడిఏవి పాఠశాల ఆర్థిక ఇబ్బందుల కారణంగా పాఠశాల మూసివేతకు సిద్ధమవుతుందా అని సందేహాలు స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. డోలమైట్ యాజమాన్యం సిఎస్ఆర్ నిధులతో ఇన్ని సంవత్సరాలు ఈ ప్రాంత 30 గ్రామాలకు పైగా గిరిజన అన్ని వర్గాల తరగతి ప్రజలకు ఆంగ్ల మాధ్యమంలో కార్పొరేట్ స్థాయి విద్యనభ్యసించి ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులను నింపింది. ఏజెన్సీ ప్రాంతాల్లో మారుమూల గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండి ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులుగా మార్చి నేడు దేశ విదేశాల్లో 200 మందికి పైగా విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తును అందించిన జవహర్ దయానంద్ ఆంగ్లో వేదిక్ పాఠశాల ఆర్థికపరమైన ఇబ్బందుల క్రమంలో మూసి వేతకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. గత 37 సంవత్సరాలుగా నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండటమే కాకుండా కార్పొరేట్ స్థాయి కంటే తక్కువ ఫీజులు ఉండటంలో ఈ కళాశాల పరిసర ప్రాంతాల్లో 20 గ్రామాలకు పైగా విద్యార్థులకు ఉన్నత చదువులకు పునాది లాగా మారిన జె డి ఏవి పాఠశాల పరిస్థితి నేడు అగమ్య గోచరంగా మారింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం ఉమ్మడి మాదారం గ్రామపంచాయతీ పరిధిలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అనుబంధ సంస్థల మాదారం డోలమైట్ పరిసరాల అభివృద్ధిలో భాగంగా మాదారం డోలమైట్ టౌన్షిప్ యందు 1989వ సంవత్సరంలో సీబీఎస్ఈ సిలబస్తో జె డి ఏవి పాఠశాల ప్రారంభించారు. ఇల్లందు డివిజన్లోని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలనుసాధిస్తూ విజయకేతనం ఎగురవేస్తుంది. ఈ పాఠశాలలో చదివిన 12 మంది ఎంబిబిఎస్ పూర్తి చేసి వైద్యవృత్తిలో కొనసాగుతున్నారు. 8 మంది విద్యార్థులు వివిధ శాఖలలో అసిస్టెంట్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నారు. 450 మందికి పైగా విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సాఫ్ట్వేర్ రంగంలో కొనసాగుతున్నారు. గత ఐదు సంవత్సరాలుగా నూరు శాతం పదవ తరగతి ఫలితాలు సాధిస్తూ ఈ ప్రాంతంలోనే అగ్రగామి పాఠశాలగా పేరు తెచ్చుకున్న విషయం విధితమే! డోలమైట్ యాజమాన్యం( వి.ఎస్.పి) సిఎస్ఆర్ నిధుల కింద పాఠశాలలో ఉపాధ్యాయులకు జీతభత్యాలు పాఠశాల మెయింటెనెన్స్ కు సంబంధించి ఆర్థిక సహాయం అందజేయడంతో ఇన్ని సంవత్సరాలు పాఠశాల ఆర్థిక ఇబ్బందులు లేకుండా సజావుగా కొనసాగింది. అయితే ఇటీవల సి ఎస్ ఆర్ నిధులు విడుదలలో కోత విధించడంతో పాఠశాల మనుగడే కష్టతరంగా మారింది. 37 సంవత్సరాలుగా ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు నేడు 200 మందికి పైగా విద్యార్థులు విదేశాల్లో సెటిల్ అయ్యారంటే ఉన్నత స్థానంలో ఉన్నారంటే పాఠశాలలో విద్య ఏ స్థాయిలో ఉపాధ్యాయులు బోధించారు స్పష్టంగా అర్థం అవుతుంది. ఈ విద్యా సంవత్సరం వరకు పాఠశాలలో 450 మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 2012 వ సంవత్సరంలో విద్యార్థులకు మరింత చేరువయ్యే క్రమంలో తెల్ల రేషన్ కార్డులు ఉన్న కుటుంబాలకు ఉచిత విద్యా సౌకర్యాన్ని అందజేశారు. ప్రస్తుతం అనేక కార్పొరేట్ పాఠశాలలో వేలాది రూపాయల వ్యయం చేసి విద్య నేర్చుకుంటున్న విషయం విధితమే. ప్రస్తుతం విద్యార్థుల వద్ద నుంచి వసూలు చేస్తున్న ఫీజులను పెంచితే ఉపాధ్యాయుల వేతనాలు మెయింటెనెన్స్ కు సరిపోయే అవకాశాలు ఉన్నాయి. అయితే ఈ ప్రాంతాల్లో పిల్లల తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు ఇతర రంగాల్లో పనిచేస్తున్న వారు కావడంతో అంత ఫీజులు చెల్లించే అవకాశాలు కనబడటం లేదు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా( వి ఎస్ పి) డోలమైట్ యాజమాన్యం ప్లాంట్ నష్టాల్లో నడుస్తుందని సాకుతో సి ఎస్ ఆర్ నిధుల పాఠశాలకు కేటాయించక పోవడం తో పాఠశాలలో పనిచేసే రెగ్యులర్ ఉపాధ్యాయులకు నెలవారి వేతనాలు ఇవ్వడం కష్టతరంగా మారింది. ఆర్థికపరమైన ఇబ్బందులను పరిశీలించిన జె డి ఏవి యాజమాన్యం దీంతో నిపుణులైన ఉపాధ్యాయుల ను ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. ప్రస్తుతం ప్రిన్సిపాల్ తో పాటు మరొకరు మిగతా 17 మంది ఔట్సోర్సింగ్ ద్వారా క్వాలిఫై టీచర్ల నియామకం జరిపి విద్యా బోధన కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద ఫీజులు వసూలు చేసిన డబ్బుతో ఉపాధ్యాయులకు వేతనాలు ఇవ్వడంతో పాటు మెయింటెనెన్స్ కు విద్యా సంవత్సరం పూర్తి చేశారు. అయితే పాఠశాల మనుగడే ప్రశ్నార్థకంగా మారనున్నదని గ్రహించిన తల్లిదండ్రులు చెల్లించాల్సిన ఫీజులు ఇవ్వకపోవడంతో సుమారు ఆరు లక్షలకు పైగా బకాయి పడ్డారు. ఉపాధ్యాయులకు వేసవిలో వేతనాలు అందజేసే స్థితిలో యాజమాన్యం లేదు. అయితే ప్రతి సంవత్సరం డోలమైట్ యాజమాన్యం డి ఎం ఎఫ్ నిధుల క్రింద సుమారు 30 లక్షలకు పైగా జిల్లా మైనింగ్ శాఖకు చెల్లిస్తున్న విషయం విధితమే. జిల్లా కలెక్టర్ అధికారులు పాఠశాల దుస్థితిని పరిశీలించి ఆ నిధుల్లో కొంత భాగం పాఠశాల మనుగడ కోసం వ్యయం చేస్తే ఎంతోమంది గిరిజన విద్యార్థులక భవిష్యత్తుకు ఉపయోగపడనుంది. ఇకపోతే మాదారం డోలమైట్ యాజమాన్యం మాత్రం ప్రస్తుతం పని చేస్తున్న పాఠశాలతో పాటు మౌలిక సదుపాయాలైన విద్యుత్తు ఇతర సౌకర్యాలను కల్పిస్తామని ఆర్థికపరంగా సహకారం అందించే పరిస్థితులు కనబడట్లేదని రెండు సంవత్సరాల క్రితమే జె డి ఏవి విద్యాసంస్థకు తెలియజేసినట్లు సమాచారం. ఈ విషయమై ప్రిన్సిపాల్ నరసింహారావు వివరణ అడగ్గా సిఎస్ఆర్ నిధులు అందుబాటులో లేకపోవడంతో ఆర్థికపరంగా పాఠశాల మెయింటెనెన్స్ చేయటం కష్టతరంగా మారిందన్నారు ఈ విషయమై డోలమైట్ మైన్ ఇన్చార్జితో తెలియజేసినట్లు తెలిపారుఈ విషయమై డోలమైట్ ఇన్చార్జి యు ఎస్ వి రాజు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా సి ఎస్ ఆర్ నిధులు విడుదల కాలేదని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని జె డి ఏవి యాజమాన్యానికి తెలపడం జరిగిందన్నారు. రాబోయే విద్యా సంవత్సరం యధావిధిగానే కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయమై అధికారులతో




# అగ్నికి కాలికి బూడిదైన మొక్కజొన్న, వరి

*కొత్తగూడ మే 21 ప్రభాతవార్త :*

ఆరు కాలం కష్టపడి పండించిన పంట అగ్నికి మొక్కజొన్న, వరి కాలి బూడిదైన సంఘటన తాటివారి వేంపల్లి మెయిన్ రోడ్డుపై రైతు తాటి రుద్ర వర్మ, తాటి శృతి, ఇర్ప స్వామి, రాసాల రమ లు ఆరబోసిన వరి ధాన్యం అగ్నిప్రమాదానికి గురైంది. అడవిలో చెలరేగిన మంటలు రోడ్డుపైకి వ్యాపించడంతో జొన్న లు!!!కాలిబూడిదయ్యాయి. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని బాధితులు కోరుతున్నారు

# లక్ష్మీపురంలో వివాహిత మహిళ దారుణ హత్య

*దుగ్గొండి, మే 21, ప్రభాతవార్త*

ఓ వివాహిత మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తాళ్లపల్లి సుమలత(35) అనే మహిళా తన కుమారుడు జశ్వంత్, కుమార్తె తేజస్వినలను పోషించుకుంటూ జీవనం సాగిస్తుందన్నారు. కాగా బుధవారం ఇంట్లో తన మొబైల్ ఫోన్ను ఇంట్లోనే కూతురుకు ఇచ్చి బయటికి వెళ్లి తిరిగి రాలేదన్నారు.

**-ఎస్సారెస్పీ కాలువ వద్ద శవమై కనిపించి....**

కాగా ఇంట్లో నుంచి వెళ్లిన మహిళ సుమలత గ్రామ సమీపంలోని ఎస్సారెస్పీ కాలువ వద్ద శవమై కనిపించడం కలకలాన్ని రేపింది. ఉదయమే ఉపాధి పనులకు వెళ్లే కూలీలు చూడగా వారు గ్రామంలో తెలుపగా గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మహిళపై కత్తితో దారుణంగా దాడి చేసి హతమార్చి ఉంటారంటున్నారు. ఆమె మెడపై గాయాలు కనిపిస్తుండగా పలు చోట్ల శరీరం సైతం పెనుగులాటకు గురై ఉన్నట్లు తెలుస్తుందన్నారు. అంతేగాక ఆమె ఉపయోగించిన వస్తువులు పడిపోయాయన్నారు. హత్యకు ఉపయోగించిన కత్తి ఘటన స్థలం వద్ద లభించింది.

**-పోలీసులు ముమ్మర గాలింపు...**

కాగా విషయం తెలుసుకున్న పోలీసులు భారీ సంఖ్యలో ఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ మేరకు డీజీపీ అంఖిత్కుమార్, ఏసీపీ రవీందర్రెడ్డి, సీఐ సాయిరమణ, ఎస్ఐ రావుల రణదీర్రెడ్డితో పాటు సిబ్బంది ఆ పరిసర ప్రాంతాలకు ముమ్మరంగా గాలింపు చేపట్టారు. హత్యకు ఉపయోగించిన ఆయుదాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే జాగిలాలు, క్లూస్ టీమ్తో మరోసారి ముమ్మరంగా ఆ ప్రాంతాన్ని పరిశీలించి వివరాల కోసం ఆరా తీశారు. మృతురాలి తండ్రి చిలువేరు కట్టయ్య ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం తరలించి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

**-అనాదలైన ఇద్దరు పిల్లలు...**

కాగా గత నాలుగు సంవత్సరాల క్రితం తండ్రి మహేందర్ మృతిచెందగా నేడు తల్లి హత్యకు గురికావడంతో కుమారుడు, కూతురు అనాథలుగా మిగిలారు. తల్లి శవం వద్ద రోధించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ఈ ఘటన జరగడం పట్ల స్థానికులు భయబ్రాంతులకు గురవుతున్నారు.

# రాజీవ్ వర్ధంతి వేడుకలు

*రఘునాథపల్లి, మే 21 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలపార్టీ ఆధ్వర్యంలో రాజీవ్గాంధీ వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలోని ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లను, మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమం మండలపార్టీ అధ్యక్షులు కోళ్లరవి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఆరోగ్యకేంద్రంలో పండ్లపంపిణీ, బస్టాండ్ ఆవరణలో మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్రరెడ్డి, రఘునాథపల్లి గ్రామశాఖ అధ్యక్షులు కడారిరవి, మార్కెట్ డైరెక్టర్ సిద్దేశ్, జిల్లా నాయకులు గాదె మహేందర్రెడ్డి, మేకల నరేందర్, ఎండి. ఇబ్రహీం, నీలం యువరాజ్, సర్పంచులు గొంగల అబ్రహం, లోనే రవి, కడారి చిన్న నాగేష్, రంగోజు ఈశ్వరయ్య, వార్డు మెంబర్లు నాయకులు పాల్గొన్నారు.

# ఎండ వేడిమికి అల్లాడుతున్న ప్రజలు

## నిర్మానుష్యంగా మారిన రహదారులు

## రెండు రోజులుగా 45 డిగ్రీల పైన ఉష్ణోగ్రతలు

*కారేపల్లి, మే 21ప్రభాతవార్త*

గత రెండు రోజులుగా ఎండ వేడిమి అధికం కావడంతో పాటు ఉక్క పోత తో ప్రజలు అల్లాడుతున్నారు దీంతో కారేపల్లి ప్రధాన గ్రామపంచాయతీలలో రహదారి మార్గాలు నిర్మానుషంగా మారాయి. ఉదయం నుంచి భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఎండల తీవ్రత రికార్డు స్థాయికి చేరుకుంటోంది. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఇప్పటికే అధికారులు హెచ్చరించారు. ఇవాళ ఉదయం 8 గంటల నుంచి ఓ రేంజ్లో ఎండలు కావడంతో బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు. సింగరేణి మండలంలోని పలు ప్రాంతాలలో గతవారం రోజులుగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పెరగడంతో జనం ఎండ వేడిమికి అల్లాడుతున్నారు ఉదయం నుండే భానుడి ప్రతాపం చూపడంతో వృద్ధులు, పిల్లలు వేసవి తీవ్రత, వడగాల్పులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు వగటి ఉష్ణోగ్రతలు 45డిగ్రీలపైన నమోదు కావటంతో కారేపల్లిలో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా ఉన్నాయి.. ఇతర గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చే శీతలపానియాల వద్ద గుమిగూడుతున్నారు. ఎండలు మండే కొద్ది విద్యుత్ వినియోగం అధిక కావటంతో అనేక గ్రామాలలో ప్రజలు ప్యాన్లు, కూలర్లు, ఏసిల వినియోగం మరింత పెరగడంతో ఎండ వేడిమికి ట్రాన్స్ ఫార్మర్లు పేలుతున్నాయి తరచుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో ఉక్కపోతతోనానా ఇబ్బందులు పడుతున్నారు. వేసవి తాపానికి తట్టుకునే క్రమంలో ప్రజలకు మండల వైద్యాధికారి సురేష్ పలు సూచనలు చేస్తూ రోజు తాగే నీటికన్నా అదనంగా రెండు లీటర్ల నీరు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవడం తోపాటు చిన్నారులు 65 ఏళ్ల పై బడినవృద్ధులు ఆరోగ్యవిషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు ఉదయం 11 నుండి. సాయంత్రం 4 గంటల వరకు బయట ప్రయాణాలు చేయవద్దని మనిషి శరీరం 37 డిగ్రీల ఉష్ణోగ్రత వరకు భరిస్తుందని ఆపై అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలుపుతున్నారు

